

## వేదికలు ఖరారు!

వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న టీ20 ప్రపంచకప్ నిర్వహణ కోసం భారత్ నుంచి ఐదు వేదికలను బీసీసీఐ షార్ట్‌లిస్ట్ చేసినట్టు సమాచారం. ఈ మెగా ఈవెంట్ కోసం అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కతా, ముంబై, చెన్నైని బోర్డు ఖరారు చేసినట్టు తెలుస్తున్నది. ఈ మేరకు బీసీసీఐ.. ఐసీసీకి తుది నివేదిక అందజేసినట్టు వినికిడి. శ్రీలంకలోనూ మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా క్యాండీ, కొలంబో దాదాపు ఖాయమవగా మూడో వేదికను త్వరలోనే ఫైనల్ చేసే అవకాశముంది. పాకిస్థాన్ ఫైనల్ చేరితే (శ్రీలంకలో) తప్ప టైటిల్ పోరుకు అహ్మదాబాద్ ఆతిథ్యమివ్వనుండటం లాంఛనమే! వచ్చే వారం ఐసీసీ వేదికలను అధికారికంగా ప్రకటించనుంది.


# చట్టం

సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

నిజామాబాద్
శుక్రవారం
07.11. 2025

సంపుటి : 16 సంచిక: 40
పేజీలు: 6 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్


# భార్యల మధ్య మాగంటి చిచ్చు

- రచ్చలేపుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు
- బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు ఊహించని షాక్
- ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ చుట్టూ పాలిటిక్స్
- మాగంటి మాలని దేవి తీవ్ర అభ్యంతరం వ్యక్తం
- సునీతకి తమకి సంబంధం లేదని ఆరోపణ
- మొదటి భార్యగా ఇచ్చిన సర్టిఫికేట్ చెల్లదంటూ ధ్వజం
- ఇది రెవెన్యూ అధికారుల విచారణకు దారితీసింది

**జూబ్లీహిల్స్ ఉపఎన్నికల బరిలో నిలిచిన అధికార బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు సొంత కుటుంబం నుంచే ఊహించని షాక్ తగిలింది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ వారసత్వం, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం (ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్) చుట్టూ ముసలం ముదిరింది. ఈ వివాదం ఇప్పుడు కేవలం కుటుంబానికే పరిమితం కాకుండా, రెవెన్యూ అధికారుల విచారణకు దారితీయడం, ఉపఎన్నికల సమయంలో ఇది జరగడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. దివంగత మాగంటి గోపినాథ్ చట్టబద్ధమైన వారసులను నిర్ధారించే ఈ పత్రాన్ని మాగంటి సునీత ఇటీవల రెవెన్యూ అధికారుల నుంచి పొందారు.**

**చట్టం, స్టేట్ బ్యూరో:**

తమ పేర్లను చేర్చకుండా, తప్పుడు సమాచారంతో సునీత ఈ ధృవీకరణ పత్రాన్ని పొందారని ఆరోపిస్తూ మాలని దేవి, తారక్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన అధికారులు, ఈ వివాదంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని రెవెన్యూ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా, ఇరు పక్షాల వాదనలు వినేందుకు శేర్లింగంపల్లి ఎమ్మార్వో కార్యాలయానికి హాజరు కావాలని అందరికీ నోటీసులు జారీ చేశారు. దీంతో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విచారణకు ఫిర్యాదుదారులు మాగంటి మాలని దేవి, ఆమె కుమారుడు ప్రద్యుమ్న తారక్‌తో పాటు, మాగంటి గోపినాథ్ తల్లి మహానందకు మారి కూడా హాజరయ్యారు. మరోవైపు, BRS అభ్యర్థి మాగంటి సునీత తరపున ఆమె చిన్న కూతురు దీశిరా, వారి తరపు అడ్వకేట్ విచారణకు హాజరయ్యారు. ఇరు పక్షాల నుంచి ఎమ్మార్వో స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. తాము ఆరోజు విచారణ కోసం వచ్చినట్లు తెలిపారు. మాగంటి గోపినాథ్ గారి చట్టబద్ధమైన భార్య తానేనని, వెంట ఉన్నది ఆమె కుమారుడు ప్రద్యుమ్న తారక్ అని చెప్పారు. తమ ఉనికిని దాచిపెట్టి, తమ పేర్లు లేకుండా మాగంటి సునీత గారు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసుకున్నారని, ఇది పూర్తిగా అన్యాయం, చట్టవిరుద్ధం అని ఆమె అన్నారు. ఈ విషయంపై తాము ఆధారాలతో సహా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని, తమ ఫిర్యాదును పరిశీలించిన అధికారులు, అందులో వాస్తవం ఉందని గ్రహించి, గతంలో సునీత గారికి జారీ చేసిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను రద్దు చేశారని మాలని దేవి వివరించారు. ఆ సర్టిఫికెట్ రద్దు కావడం వల్లే, ఆ రోజు తమను విచారణకు పిలిచారని పేర్కొన్నారు. గోపీనాథ్ గారికి, తనకు చట్టప్రకారం ఎప్పుడూ విడాకులు కాలేదని ఆమె స్పష్టం చేశారు. తాను ఆయన మొదటి భార్యగా, తన కుమారుడు చట్టబద్ధమైన వారసుడిగా ఉన్నప్పుడు, తమను కాదని సర్టిఫికెట్ ఎలా ఇస్తారని తాము ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. ఇది ఆస్తి వాటాల గురించి కాదని, తమ హక్కుల గురించి, తమ గుర్తింపు గురించి అని అన్నారు. ఆరోజు విచారణలో, ఎమ్మార్వో గారు ఇరుపక్షాల వాదనలు విన్నారని, తమ దగ్గర ఉన్న ఆధారాలు, డాక్యుమెంట్లు ఏమిటని అడిగారని తెలిపారు. తమ వివాహానికి సంబంధించిన అన్ని ఆధారాలు, తమకు విడాకులు కాలేదన్న దానికి సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నాయని, అవన్నీ సమర్పించడానికి తాము సమయం కోరినట్లు చెప్పారు. అవతలి పక్షం (సునీత) కూడా వారి వద్ద ఏమైనా పత్రాలు ఉంటే సమర్పించాలని ఎమ్మార్వో గారు చెప్పారని అన్నారు. అందుకే, ఇరుపక్షాలు తమ పూర్తి డాక్యుమెంట్లు, సర్టిఫైడ్ కాపీలు దాఖలు చేయడానికి విచారణను నవంబర్ 25వ తేదీకి వాయిదా వేశారని మాలని దేవి పేర్కొన్నారు. తమ దగ్గర బలమైన ఆధారాలు ఉన్నాయని, తమకు న్యాయం జరుగుతుందన్న పూర్తి నమ్మకం ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.



## మైసమ్మ గుళ్లను కూల్చడం మీకు తగునా?

- రామగుండం కార్పొరేషన్ పరిధిలో 46 మైసమ్మ గుళ్లను కూల్చడంపై సర్వత్ర నిరసనలు
- అర్ధరాత్రి పూట మైసమ్మ గుళ్ళ కూల్చివేత పై కార్పొరేషన్ అధికారులకు ఎందుకింత వివక్షత
- రోడ్డు వెడల్పుకు ఇబ్బంది కలిగితే కూల్చి వేయండి కానీ లోపల ఉన్న వాటిని కూడా ఎందుకు కూల్చారంటూ ప్రజల ఆక్రందన
- కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ను టౌన్ ప్లానింగ్ ఆఫీస్ అని అడిగితే మాకు తెలవదు కమిషనర్ ని అడగండి దాటవేత
- ఎవరి ఆదేశాల ప్రకారం ఈ గుళ్లను కూలగొట్టారు ప్రజల సూటి ప్రశ్న
- ఒక్క మైసమ్మ గుళ్లే అడ్డం వచ్చాయా ఇంక వేరే గుళ్ళు ఉన్నాయ
- కార్పొరేషన్ పరిధిలో ప్రజల కోపతాపాలకు సూత్రధారులు ఎవరు
- అయ్యా ఎమ్మెల్యే సాబ్ ఈ గుళ్లో కూల్చివేత వెనుక ఎవరున్నారు జరా చెప్పండి



**చట్టం రామగుండం :**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 50 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఎన్నడు లేని విధంగా బుధవారం అర్ధరాత్రి మూడు గంటల సమయంలో జెసిబి లతో బుల్డోజర్లతో పూర్తి పోలీస్ సెక్యూరిటీతో కార్పొరేషన్ సిబ్బంది దగ్గరుండి 46 మైసమ్మ గుళ్లను కూల్చివేతపై ఈ ప్రాంతంలోని ప్రజలందరూ కోపదిక్కులై ధ్వజమెత్తుతున్నారు..ఏ వార్డుకు వెళ్లిన ఏ కాలనికి వెళ్ళినా మైసమ్మ గుళ్ళ కూల్చివేత పైననే గుంపులు గుంపులుగా ఉగ్రరూప చర్చలు జరుగుతున్నాయి. ఎందుకు ఇలా కూలగొట్టాల్సి వచ్చింది రోడ్డుకు అడ్డంగా లేకున్నా, లోపల ఉన్న గుళ్లను నిర్మాణం చేసుకున్న వాటిని కూడా తొలగించడం వెనక ఆంతర్యం ఏమిటో అధికారులు చెప్పాలని సూటిగా ప్రశ్నిస్తున్నారు. మైసమ్మ గుళ్ళకు ప్రతి కాలనీలో ఉండే వాళ్ళందరూ కూడా చందాలు వేసుకొని గుళ్లను నిర్మాణం చేసుకొని మా ఏరియాలో ఉండే పిల్ల పాపలు, మేమంతా ఆరోగ్యంగా ఉండాలని ఆ దేవతకు మొక్కుతూ నిర్మాణం చేసుకోవడం అనేక సంవత్సరాలు కొనసాగుతుంది. అలాంటి గుళ్ళు దేనికి అడ్డంగా లేకున్నప్పటికీ కావాలని ఇది మత ప్రేరణ వేరే మతస్థుల యొక్క చొరవన లేదా అధికారుల ఆదేశాల మాకు చెప్పాలంటూ అన్ని ఏరాల్లో ఉండే కాలనీ ప్రజలు సూటిగా ధ్వజమెత్తుతూ ప్రశ్నిస్తున్నారు.గోదావరిఖని ఎన్టిపిసి ప్రాంతాల్లో ఉండే ఈ 46 గుళ్లను కూలగొట్టడం పైన ఆ ప్రజలందరూ అయ్యా ఎమ్మెల్యే సాబ్ ఎందుకు ఈ గుళ్లను ఎవరు కులగొట్టించారు దయచేసి మీరు మాకు చెప్పండి మీరు మాకు అందరికీ కావలసిన ప్రజా నేత. మీరు కూడా అనేకమందికి గుడులు నిర్మాణం చేయడం కోసం చందాలు కూడా ఇచ్చిన సంఘటనలు ఉన్నవి, అలాంటి తరుణంలో కనీసం మాకు మాట వరుసకు చెప్పకుచెప్పకుండా అర్ధరాత్రి పూట దొంగలాగా వచ్చి జెసిబి లతో బుల్డోజర్లతో కులగొట్టడం వెనక అంతర్య మేమిటో మీరు మాకు చెప్పండి అంటూ ఎమ్మెల్యే ని ప్రాధేయ పడుతున్నారు. సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే మాకు తెలవదు అంటూ దాటవేస్తున్నారు.కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ను,టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ను ఒక పాత్రికేయుడు ప్రశ్నించగా మాకు ఏమీ తెలవదు దానికి బాధ్యుల మేం కాదంటూ దాటవేసి, మీరు కమిషనర్ అడగండి మాకు ఏం తెలవదు అంటూ తప్పించుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రజలు అడుగుతున్నారు.ఏది ఏమైనా ప్రశాంతమైన వాతావరణంలో ఈ రెండు పట్టణాలలో ప్రజలందరూ తమ పనులు తాము చేసుకుంటూ రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ఇండ్లు గోడలు పోయినప్పటికీ,మా మంచి కొరకే చేస్తున్నారంటూ కూడా ఎవరు ముందుకు రావడం జరగడం లేదు,కానీ ఈ గుళ్లను కులగోట్టించే విషయంలో మాత్రం మూకుమ్మడిగా అందరు కూడా కార్పొరేషన్ పై దాడి ధర్నా చేసేటువంటి పరిస్థితులు కూడా సమీపంలో ఉన్నాయంటూ గుళ్లను కూలగొట్టిన వారిపైన మహిళలు దుమ్మెత్తి పోస్తూ నానరకాల దుర్భాషలాడుతున్నారు. ఇది 50 ఏళ్లలో మొదటిసారిగా 46 గుళ్లను గులగొట్టి తమ ప్రతాపాన్ని చూపించుకొని ప్రజల చేత నానా రకాల దుర్భాషల గురవుతున్న అధికారులు ప్రస్తుతం సమాజంలో తిరుగుతూ వారు తమ నిజం సత్యాన్ని ప్రకటిస్తున్నారు. కూలగొట్టాలని ఆర్డర్లు మీకు వచ్చిన లేదా మీరే స్వతహాగా కొలగొట్టిచ్చే దమ్మున్న మాకు విషయం చెప్పండి,తప్పకుండా మీకు మేము సహకరిస్తాం కానీ దొంగతనంగా చెప్పా పెట్టకుండా మమ్మల్ని మోసగిస్తూ మా వ్యక్తిత్వాన్ని దెబ్బతిస్తున్నారు. దీనికి జవాబు దారి బాధ్యతలు ఏవ్వరా అని ప్రశ్నిస్తు దీనికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏకకంఠంగా డిమాండ్ చేస్తున్నారు.

## తొలి రోజే తేమ లొల్లి..

- పత్తి కొనుగోలుకు సీసీఐ నిరాకరణ
- ప్రధాన రహదారిపై అన్నదాతల బైఠాయింపు
- రైతులు, పోలీసులకు మధ్య వాగ్వాదం



**చట్టం, ఆసిఫాబాద్**

సీసీఐ పత్తి కొనుగోలు ప్రక్రియ గంటల వ్యవధిలోనే ఆగిపోయింది. పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో వివిధ గ్రామాల నుంచి రైతులు సీసీఐ కేంద్రానికి తరలివచ్చారు. మొదట రెండు పత్తి బండ్లలో తేమ 12 శాతం ఉండటంతో అధికారులు కొనుగోలు చేపట్టారు. ఆ తర్వాత వచ్చిన వాహనాల్లో తేమ 15 నుంచి 20 ఉండడంతో అధికారులు కొనుగోలు నిలిపివేశారు. దీంతో తేమ పేరుతో కొర్రీలు పెడుతూ పత్తి కొనుగోలు చేయడం లేదని రైతులు నిరసనకు దిగారు. వాంకిడి ఆర్టీఏ చెక్‌పోస్ట్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి తడిసిందని, దీంతో 15 నుంచి 20 శాతం తేమ ఉన్నా పత్తి కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పోలీసులు ధర్నా విరమించాలని రైతులను కోరగా అందుకు ఒప్పుకోలేదు. కలెక్టర్ వచ్చి పత్తి కొనుగోలుపై హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించమని తేల్చిచెప్పారు. ఇదే క్రమంలో పోలీసులు, రైతుల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో సహనం కోల్పోయిన ఓ రైతు దమ్ముంటే తమను అరెస్టు చేయాలని పోలీసులకు సవాల్ చేశాడు. దీంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానిక రైతులు కల్పించుకొని నచ్చజెప్పడంతో వివాదం సద్దుమణిగింది. రైతుల ధర్నాతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

## 'ఫీజు' బకాయిలు విడుదల చేయాలి



- కాలేజీ యాజమాన్యాలను ఆదుకోవాలి
- రోడ్డెక్కిన ప్రైవేట్ యాజమాన్యాలు
- హనుమకొండ కలెక్టరేట్ ఎదుట బైఠాయింపు

**చట్టం, హనుమకొండ**

విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిగ్రీ, పీజీ కాలేజీ యాజమాన్యాల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. బకాయిలను తక్షణమే విడుదల చేసి కాలేజీ యాజమాన్యాలను ఆదుకోవాలని ఆ సంఘం ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై వివిధ కాలేజీల యజమానులు బైఠాయించి నిరసన తెలిపారు. నాలుగు రోజులుగా కళాశాలలకు తాళం వేసి వివిధ రూపాల్లో నిరసనను వ్యక్తం చేసిన యాజమాన్యాలు గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రోడ్డెక్కారు. విద్యార్థులపై ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిగ్రీ, పీజీ కాలేజీ యాజమాన్యాల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో అధ్యాపకులు, సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని పరిస్థితిలో యాజమాన్యాలు కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కళాశాలల యాజామాన్యాలు, సిబ్బందిని ఆదోకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం లేదని, దాటవేత ధోరణితో పేద విద్యార్థుల చదువును, కళాశాలల భవిష్యత్‌ను గాలికొదిలేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన అనంతరం హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ, పీజీ కాలేజీల అసోసియేషన్ ట్రెజరర్ వేణుమాధవ్, సంజీవ్ రెడ్డి, నారాయణ రెడ్డి, కృష్ణమోహన్, హరేందర్ రెడ్డి, శ్రీనివాస్, డిగ్రీ, పీజీ కాలేజీల యజమానులు,టీచింగ్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- డ్రైన్‌లలో చెత్తను తొలగించాలి
- అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి
- మేయర్ గుండు సుధారాణి

**చట్టం, హనుమకొండ**

జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్) లో బల్దియా చేపట్టిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. జేఎన్ఎస్ స్టేడియం, 49వ డివిజన్‌లో ఇటీవల వరద ప్రభావానికి దెబ్బతిన్న ప్రాంతాలలో మేయర్ గురువారం పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్టేడియంలో ఫ్లోరింగ్ లైటింగ్ గ్రావెల్ పనులను పూర్తి చేయాలని, ఈ నెల 10 నుంచి 22 వరకు ఆర్మీ అగ్నివీర్ ర్యాలీని దృష్టిలో ఉంచుకొని పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సీఎంహెచ్‌ఓను ఆదేశించారు. 49వ డివిజన్‌లోని గతినగర్, రామకృష్ణ కాలనీ, తార గార్డెన్ ప్రాంతాలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపట్టాలని.. డివిజన్‌లో శాశ్వత ప్రతిపాదికన భవిష్యత్తులో మంపునకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందుకోసం నాలాలను నిర్మించాలని, ఎప్పటికపుడు డ్రైన్‌లలో చెత్తను (డిసిల్టింగ్) తొలగించాలన్నారు. ర్యాంప్‌లను తొలగించడంతో పాటు వరద ప్రభావానికి దెబ్బతిన్న అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మానస రాంప్రసాద్, సిఎంహెచ్ఓ రాజారెడ్డి, డివైఎస్ఓ అశోక్, ఆర్మీ మేజర్ గురుదయాల్ సింగ్, ఈఈలు రవికుమార్, మాధవిలత, డీఈలు రాజ్‌కుమార్, కార్తీక్ రెడ్డి, రాగి శ్రీకాంత్, సారంగం, శానిటరీ సూపర్‌వైజర్ నరేందర్, ఏఈలు విజయ, లక్ష్మీ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.



CHATTAM NEWS

# గస్తీ పోలీసులను చూసి డబ్బు నగలను వదిలి వెళ్లిన దుండగులు

- జహీరాబాద్ వెంకటేశ్వర ఆలయంలో
- దుండగులు చోరీకి ప్రయత్నం
- ఆలయ అధ్యక్షుడు నరసింహా రెడ్డి



**చట్టం న్యూస్ జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మహీంద్రా కాలనిలో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో చోరీ జరిగింది. బుధవారం అర్ధరాత్రి దుండగులు ఆలయంలో ప్రవేశించి బంగారం, వెండితో పాటు హుండీలలో భక్తులు సమర్పించిన నగదును దొంగలించారు. రాత్రి వేళ గస్తీ పోలీసులను చూసి అక్కడి నుండి పరారు కావాలనుకున్న దుండగులు బీట్ నిర్వహిస్తున్న పోలీసులను గమనించి డబ్బులను ,నగలను వదిలి పారిపోయారు. గురువారం పోలీసులు ఆలయాన్ని సందర్శించి, క్లూస్ టీమ్ రంగప్రవేశం చేయడం జరిగింది. అదేవిధంగా ఆలయ అధ్యక్షులు నర్సింహా రెడ్డి దుండగులు దోచుకున్న నగదు, సొమ్మును పోలీసులను చూసి వదిలి పారిపోయారని, ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు. ఇక ముందు ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఈ మేరకు జహీరాబాద్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారని కూడా అన్నారు...

# 69వ ఎస్ జి ఎఫ్ జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు సిద్దిపేట విద్యార్థి



చట్టం సిద్దిపేట ప్రతినిధి : ఈనెల 3 నుండి 5 వరకు నల్గొండ నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన 69 వ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి తైక్వాండో అండర్ 17 బాల బాలికల టోర్నమెంట్లో సిద్దిపేట జిల్లా తైక్వాండో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఐదు మెడల్ సాధించారు బి. విజ్ఞశ్రీ అండర్ 32 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి ఈనెల 25 నుండి డిసెంబర్ 2 వరకు అరుణాచల్ ప్రదేశ్ లోజరిగే 69వ జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ తైక్వాండో పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ. నిశాంత్ అండర్ 38 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్, బి లోకేష్ అండర్ 78 కిలోల విభాగంలో బ్రాంజ్ మెడల్, బి భరత్ సాయి అండర్ 55 కిలోల విభాగంలో బ్రాంజ్ మెడల్, డి. ఆహ్లాదిక అండర్ 52 కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు మెడల్స్ సాధించిన క్రీడాకారులను సిద్దిపేట్ జిల్లా తైక్వాండో అధ్యక్షులు వి. రాధాకృష్ణ శర్మ, ఉపాధ్యక్షులు డాక్టర్ పి.రామ్మోహన్ అభినందించారు. అని సిద్దిపేట జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు

# యువకుడు అదృశ్యం

- మేస్త్రి కాలనీకి చెందిన బుర్థిపూర్ దిలీప్



**చట్టం న్యూస్ జహీరాబాద్:** పట్టణంలోని మేస్త్రి కాలనీ , జహీరాబాద్ నందు నివాసం ఉంటున్న బుర్దిపూర్ ఎస్తేర్ రాణి భర్త దిలీప్ ,వయస్సు 22 సంవత్సరాలు కులం ఎస్సీ మాదిగ, వృతి ఇంటి పని పిర్యాదురాలి తన భర్త అయిన బుర్దిపూర్ దిలీప్ తండ్రి అడివప్ప, వయస్సు 25 సంవత్సరాలు వృతి: యస్ వి షాపింగ్ మాల్ లో పనిచేస్తున్నాడు. నివాసం మేస్త్రి కాలనీ, జహీరాబాద్ లో అదృశ్యంపై జహీరాబాద్ టౌన్ పీఎస్ యందు దరఖాస్తు చేశారు. బర్దిపూర్ ఎస్తేర్ రాణి ఫిర్యాదు ప్రకారం,తేది 03.11.2025 నాడు ఉదయం అందాజా 06:30 గంటలకు బుర్దిపూర్ ఎస్తేర్ రాణి కిరాయి ఇంటి వద్ద నుండి వెళ్లిపోయాడు.ఇప్పటికి ఇంటికి తిరిగి రాలేదు అని , ఫిర్యాదురాలు తన భర్త గురించి బంధువుల వద్ద, స్నేహితుల వద్ద తెలిసిన వారి వద్ద అన్ని చోట్ల వెతుకిన ఎక్కడ కూడా ఆచూకీ తెలియలేదని పేర్కొన్నారు. జహీరాబాద్ పట్టణ ఎస్సై కె. వినయ్ కుమార్ గారిని సంప్రదించగా ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపడుతామని ఎస్సై తెలిపారు..

# 42%రిజర్వేషన్ కలిపించాలని మౌన దీక్ష



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా బిసి,ఎస్సీ, ఎస్టీ జె ఎ సి ఆధ్వర్యంలో బిసి లకు విద్య, ఉద్యోగ, రాజకీయా రంగాలలో 42% రిజర్వేషన్ కలిపించాలని డిమాండ్ చేస్తూ మౌన దీక్ష చేయడం జరిగింది. జె ఎ సి నాయకులు కంకటి నవీన్ గౌడ్, బత్తుల చంద్రం, జంగిటి శ్రీనివాస్, నెమలి సుభాష్ గౌడ్, కొత్వాల్ నరేందర్,కాముని నగేష్, గట్టు నర్సింలు, ఆకుల ప్రశాంత్, వల్లెపు పవన్,గజాబింకర్ శ్రీనివాస్, గుడిసె ప్రభు, మాచవరం మహేందర్,సతీష్ నాయి,బ్రాహ్మణ ఇతర జె ఎ సి నాయకులతో కలిసి మాట్లాడుతూ బిసి లకూ 42% రిజర్వేషన్ కలిపించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలి అని డిమాండ్ చేసారు రేవంత్ రెడ్డి కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేస్తా అని అన్నారు కానీ దానికి అనుగుణంగా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళాలి అని అన్నారు. అలాగే 18 వ తారీకు నాడు రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ సభ్యులకు జరగబోయే పార్లమెంట్ సమావేశాలలో బిసి లకి 42% బిల్లుని పార్లమెంట్ లో ప్రవేశ పెట్టె విదంగా పార్లమెంట్ లో మాట్లాడాలి అని వినతిపత్రం ఇచ్చి వారిని కోరానునట్టు తెలిపారు త్వరలో నె అఖిల పక్ష పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ తెలియజేస్తాం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిసి జె ఏ సి నాయకులు కుల సంఘాల నాయకులు తదితరులు పాలుగోన్నారు.

# సాదాబైనామా కేసులు ఫైల్లు త్వరితగతిన సమర్పించాలని ఉపకలెక్టర్ వికాస్ మహతో ఆదేశాలు



**చట్టం, బోధన్:** రెవెన్యూ సదస్సుల సందర్భంగా అందిన సాదాబీబైనామా కేసులపై పరిశీలన నేపథ్యంలో బోధన్ ఉప కలెక్టర్ వికాస మహతో గురువారం నాడు సాలుర తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సాలుర కి ఉప కలెక్టర్ వికాస్ మహతో సూచనలు జారీ చేశారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన సాదా బైనామా దరఖాస్తుల్లో అంగీకరించినవి, తిరస్కరించినవి అన్నీ సహా సంబంధిత ఫైల్లను సకాలంలో సిద్ధం చేసి, తహసీల్దార్ లాగిన్ ద్వారా ఉప కలెక్టర్ లాగిన్‌కు తక్షణమే ఫార్వర్డ్ చేయాలని ఆదేశించారు. ప్రజలకు సేవలందించే విషయంలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఉప కలెక్టర్ వికాస్ మహతో స్పష్టం చేసినట్టు సమాచారం.

# బీసీలకు స్థానిక సంస్థల్లో 42%కోట కొరకు పోరు



**చట్టం రామాయంపేట :** బీసీ రిజర్వేషన్ల సాధనకు రాష్ట్ర బిసి జేఏసీ పిలుపు మేరకు మెదక్ జిల్లా నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో జ్యోతిరావు పూలే విగ్రహం ముందు బీసీ సంఘాల నాయకులు నోటికి నల్ల గుడ్డ కట్టుకుని నిరసన తెలిపారు. సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ... బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు బీసీల హక్కుల కోసం బీసీ సంఘాలు నిరంతర పోరాటం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల శ్రీరామ్, మంగలి లక్ష్మీ నరసింహ, మద్దెల లక్ష్మణ్, రంగ కృష్ణ, మంగలి పరశురాములు, రంగ మల్లేష్, నర్సింలు, బాస భూపాల్, మద్దెల భాను, చాకలి సిద్ధయ్య, కొమరయ్య, రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిలో ఏఎస్ఐగా దేవగౌడ్ బాధ్యతలు స్వీకరణ



చట్టం/ ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో గురువారం నూతన ఏఎస్ఐగా దేవగౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా సమర్థంగా విధులు నిర్వర్తించిన దేవగౌడ్, పదోన్నతితో ఏఎస్ఐగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్రన్న దేవగౌడ్‌ను అభినందించారు. పోలీస్ వ్యవస్థలో ఆయన అనుభవం, కృషి, క్రమశిక్షణ ఫలితంగా ఈ పదోన్నతి సాధ్యమైందని అధికారులు అభిప్రాయపడ్డారు. దేవగౌడ్ కొత్త బాధ్యతలను సమర్థంగా నిర్వహించి, ప్రజా భద్రతకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

# క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం

- అట్టహాసంగా 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీల ప్రారంభం
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సోన్ మండలంలోని లెఫ్ట్ పోచంపాడు గ్రామంలోని, తెలంగాణ బాలికల సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలో 11వ రాష్ట్ర జోనల్ లెవెల్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్ 2025 26 క్రీడా పోటీల కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..., జోన్ పరిధిలో నాలుగు జిల్లాలకు చెందిన 1190 మంది విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో పాల్గొనబోతున్నారని తెలిపారు. క్రీడా స్ఫూర్తిని నిలబెడుతూ, ఆటల పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జీవితంలో గెలుపోటములు సహజమని, ఓడినవారు నిరాశ చెందకుండా గెలుపు కోసం మళ్లీ ప్రయత్నిస్తూ, గెలుపొందిన వారు మరింత మంచి ఫలితాలు సాధించేలా పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని వివరించారు. బాలికలు, బాలురితో సమానంగా విద్యార్థి దశ నుంచే క్రీడలను జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. క్రీడల వల్ల శారీరక మానసిక ప్రశాంతత కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత సమాజంలో బాలికలు అన్ని రంగాలలో పైచేయి సాధిస్తున్నారని తెలిపారు. ఇటీవలి మహిళా క్రికెట్ ప్రపంచ కప్ విజేతగా భారత దేశ మహిళా జట్టు నిలవడం ఉదహరిస్తూ, బాలికలు క్రీడలను కెరీర్ గా ఎంచుకోవాలని సూచించారు. క్రీడల అభివృద్ధికి పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని, ఈ అవకాశాలను చక్కగా వినియోగించుకుంటూ క్రీడల్లో పాలుపంచుకోవాలని తెలిపారు. క్రీడల్లో భాగస్వామ్యం అవ్వడం ద్వారా పొందిన ధ్రువీకరణ పత్రాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సులువు అవుతుందని చెప్పారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో చదువును ఆపవద్దని, ఉన్నత చదువులు చదివిన వారికి ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ విషయాలు విద్యార్థులకు తెలియజేసేలా పాఠశాలల్లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీలలో పాల్గొనబోయే విద్యార్థులకు, కార్యక్రమ నిర్వాహకులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ... క్రీడల్లో పాల్గొనబోయే విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఆటలు ఆడాలని తెలిపారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని వివరించారు. గతంతో పోలిస్తే క్రీడల్లో బాలికల భాగస్వామ్యం పెరిగిందని తెలిపారు. సీఎం కప్ పోటీలలో బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని, గతంలో ఎన్నడూ లేని విధంగా పతకాలు సాధించాలని గుర్తుచేశారు. అంతకుముందు క్రీడ పోటీల్లో పాల్గొనబోయే వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు, ఎన్ సి సి పరిచయ కవాతును నిర్వహించారు. జాతీయ జెండా, కార్యక్రమ జెండాలను కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. నిర్వాహకులు కలెక్టర్ అధికారులకు జ్ఞాపికలను అందజేశారు. ఆ తర్వాత తొలి రోజు నిర్వహిస్తున్న క్రీడలలో పాల్గొంటున్న విద్యార్థులను పరిచయం, చేసుకొని వాలీబాల్ ఆడటం ద్వారా క్రీడా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, డిఐఈఓ పరశురాం, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ మల్లేష్, ఇతర అధికారులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బాసర విద్యార్థిని ఎంపిక



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా భైంసాలోని వేదం తపోవన్ ఉన్నత పాఠశాలలో గత నవంబరు 3న క్రీడారంగంలో, పోటీలో భాగంగా జిల్లాస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి బెల్లంపల్లిలో జోనల్ స్థాయిలో కబడి పోటీలు నిర్వహించగా కబడ్డీ పోటీలో భాగంగా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కబడ్డీ అండర్(17) విభాగంలో భాగంగా విభాగంలో భాగంగాబాలబాలికల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించినట్లు డీఈవో దర్శనం భోజన్న, ఎస్ఏఫ్ సెక్రటరీ ఏ.రవీందర్ గౌడ్ తెలిపారు. ప్రస్తుతం చదువుతున్న తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని, గతేడాది ఒక్కో పాఠశాల నుంచి ముగ్గురు చొప్పున బాలబాలికలు హాజరు అయ్యారు. అయితే, బాసర మండలం కిరుగుల్ (బి )గ్రామానికి చెందిన, ముత్యాల మనోరంజని, కబడ్డీ క్రీడాకారిణి అండర్ (17) వ రాష్ట్రస్థాయి పోటీలకు ఆమె ఎంపికైంది. దీంతో వారి కుటుంబం కూలినాలి చేసి కూతురిని ఆప్యాయంగా చదువు పట్ల ఆసక్తి చూపిస్తూ క్రీడరంగంలో మక్కువ చూపిన విద్యార్థిని మొదటి తరగతి నుండి రెండో తరగతి వరకు, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదవగా, ప్రస్తుతం నరసాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది ఈ నేపథ్యంలో విద్యార్థిని క్రీడారంగంలో ఆసక్తి చూపగా జిల్లా జోనల్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికు ఎంపిక కావడం పట్ల, అటు చదువుతోపాటు ఇటు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థినికీ పలువురు స్నేహితులతో పాటు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు బంధువులు విద్యార్థినికి హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# నవంబర్ 8న జరిగే టి యు సి ఐ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



**చట్టం : బీబీపేట్ :** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) ఆధ్వర్యంలో నవంబర్ 8న నిర్వహించనున్న జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లీలోని శ్రామిక భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్, కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ, ఈ నెల 8న జిల్లా కేంద్రంలోని పద్మశాలి సంఘం భవనంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణా తరగతులు జరుగనున్నాయని తెలిపారు. ఈ తరగతుల ద్వారా కార్మికులు తమ హక్కులు, చట్టాలు, ప్రభుత్వ విధానాలపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తోందని, 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని తీసుకురావడానికి కుట్రలు చేస్తున్నదని వారు విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లోనే నడుస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని పేర్కొన్నారు. యూనివర్సిటీ, కేజీబీవీ, మున్సిపల్, గ్రామపంచాయతీ, ఆశ, అంగన్వాడి తదితర విభాగాల్లో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కనీస వేతనాలు పొందడం లేదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని ఆరోపించారు. కార్మిక హక్కులు, చట్టాలు, పాలకవర్గాల విధానాలపై అవగాహన కల్పించడం కోసం ఈ రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని టి యు సి ఐ అనుబంధ సంఘాల కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ ప్రెస్ మీట్‌లో టి యు సి ఐ జిల్లా నాయకులు సాయరెడ్డి, కిరణ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో టీఎస్ కేసి అవగాహన కార్యక్రమం



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా బైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం టెలంగాణా స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ( టీఎస్ కేసి ) ఆధ్వర్యంలో "ఉద్యోగ సంసిద్ధత" అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రఘునాథ్, విద్యార్థులకు ఉద్యోగ సిద్ధతకు అవసరమైన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ టెక్నిక్స్ గురించి వివరిస్తూ ఆసక్తికరంగా తరగతి తీసారు. ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలంటే విద్యార్థులు తగిన జ్ఞానం, ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్ కుమార్, ప్రతి విద్యార్థికి సాఫ్ట్ స్కిల్స్ చాలా ముఖ్యమైనవి ఆ నైపుణ్యాలను పొందడానికి సాధన ఒక్కటే మార్గం అని అన్నారు. రాజు, డాక్టర్ ఎం. శంకర్ టీఎస్ కేసి కోఆర్డినేటర్ పాల్గొన్నారు. వారు విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సూచనలు చేసి, ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంపొందించి, కెరీర్ నిర్మాణంలో మరింత ఉత్సాహం ఆత్మవిశ్వాసాన్ని నింపిందని కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు.

# తిరుపతయ్య పరామర్శించిన ఆర్టిఐ నేతచర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గురువారం, మొగుళ్లపల్లి మండలం మొగుళ్లపల్లి గ్రామానికి చెందిన వీణవంక తిరుపతయ్య ఇటీవల నొప్పితో బాధపడుతూ హైదరాబాద్ వెల్నెస్ హాస్పిటల్ డిశ్చార్జ్ ఇంటికి వచ్చిన ఆయనకు మనోధైర్యం చెప్పి ఆరోగ్య రీత్యా తెలుసుకున్న పరామర్శించి తొందరగా కోలుకోవాలని ఆర్టిఐ నేత వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఫకీర్ పటేల్



**చట్టం నార్సింగి :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఫకీర్ పటేల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా మొన్న .ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి కాంగ్రెస్ లేకపోతే ముస్లింలు లేరని, కాంగ్రెస్ వల్లే ముస్లింలకు పరువు ప్రతిష్టలు దక్కాయని, ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడడం సిగ్గుచేటు అని, ఇట్టి పద్ధతిని ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ లేకపోతే ముస్లింలు లేరు అనే మాట తప్పు రేవంత్ రెడ్డి ముస్లింలు లేకపోతే కాంగ్రెస్ లేదు అని ఆయన మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలలో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ప్రజలను మోసం చేసి తప్పుడు మార్గంలో అధికారంలోకి వచ్చి అధికారా అహంతో మాట్లాడడం సరికాదు అని ఆయన హెచ్చరించారు. వెంటనే ముస్లింలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటికైనా దిగజారు మాటలు మాట్లాడడం బంద్ చేసి రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన అన్నారు.మరోసారి ముస్లింలను కించపరిచే విధంగా మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని ఆయన కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ఆయన అన్నారు.

# సెల్ టవర్ ఎక్కి కుటుంబ సభ్యులను బెదిరించిన యువకుడు



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని మోస్రా మండల కేంద్రానికి చెందిన ఎరుకల వెంకటేష్(25) గురువారం మోస్రా లోని వెంకటేశ్వర ఆలయ సమీపంలో సెల్ ఫోన్ టవర్ ఎక్కి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేశాడు. కాలనీవాసులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన పోలీసులు వెంకటేష్ ని సముదాయించి కిందికి దింపారు. భూమి విషయంలో తన యొక్క కుటుంబ సభ్యులు నలుగురు తనను కొట్టడంతో ఈ అఘాయిత్యానికి పాల్పడం జరిగిందని పోలీసులకు సమాధానం ఇచ్చాడు సమీపంలో ఉన్న కానిస్టేబుల్ లక్ష్మీ నరసయ్య ఎరుకల వెంకటేష్‌ను కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.

# బాసరలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చట్టం, బాసర :** బాసర మండల కేంద్రంలో గురువారం వరి కొనుగోలు కార్యక్రమాన్ని భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పండించిన ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం తరఫున పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం ప్రారంభించామని తెలిపారు. రైతులకు ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే నేరుగా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల వెంకటేష్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ అల్జాపూర్ సుధాకర్, ఆత్మ డైరెక్టర్లు జలీల్, శ్రీనివాస్ పటేల్, మాజీ సర్పంచ్ దయాల లక్ష్మణ్ రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘోర ప్రమాదం.. యువకుడు స్పాట్ డెడ్



**చట్టం రామాయంపేట :** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూరు గ్రామ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బొల్కె సంతోష్ (22) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు. దన్వే సంజీవ్ అనే మరో యువకుడు తీవ్రంగా గాయపడటంతో రిమ్స్ కు తరలించారు. ఉట్నూరు డిపో బస్సు గుంతలను తప్పిస్తూ వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఉట్నూరు సీఐ మడావి ప్రసాద్ తెలిపారు.

# చిన్న నీటి పారుదల వివరాల గణాంక ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** చిన్న నీటిపారుదల గణాంక వివరాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, 7వ చిన్న నీటి పారుదల గణాంక నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిన్న నీటిపారుదల కింద వచ్చే సహజ, మానవ నిర్మిత బోర్లు, బావులు, చెరువులు, కుంటలు, కాలువలు, తదితర వివరాలన్నింటినీ పకడ్బందీగా సేకరించాలని అన్నారు. ఈ సర్వే నిర్వహణ కొరకు గ్రామీణ స్థాయిలో జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులను ఎన్యుమరేటర్లుగా నియమించాలని అన్నారు. వివరాల నమోదుకు సంబంధించి నిర్దేశించిన అప్లికేషన్ గురించి సర్వే అధికారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని వివరించారు. చిన్న నీటిపారుదల వివరాలన్నింటిని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని అన్నారు. ఈ వివరాలు ప్రభుత్వాలకు పాలసీలు రూపొందించడంలో తోడ్పడతాయని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ అంగన్‌వాడీ రూపకల్పనలో భాగస్వామ్యం అవ్వండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**చట్టం, భద్రాది కొత్తగూడెం ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునికంగా, సురక్షితంగా, పిల్లల స్నేహపూర్వక వాతావరణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో "మోడల్ అంగన్‌వాడీ డిజైన్ ఛాలెంజ్" కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రస్తుత అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించినప్పుడు, సౌకర్యాలు, భద్రత, సౌందర్యం, ప్రాప్యత మరియు పర్యావరణ స్థిరత్వం వంటి అంశాలలో మెరుగుదలకు విస్తృత అవకాశాలు ఉన్నట్లు గుర్తించామని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ప్రారంభ బాల్య సంరక్షణ మరియు విద్య కోసం అంగన్‌వాడీలను ఆదర్శ ప్రదేశాలుగా అభివృద్ధి చేయడమే ఈ డిజైన్ ఛాలెంజ్ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ వివరించారు. డిజైన్ రూపకల్పనకు మొత్తం వ్యయం రూ.12 లక్షల నుండి రూ.20 లక్షల మధ్య (కన్సల్టెన్సీ ఫీజులతో సహా) ఉండాలని సూచించారు. బిల్ట్‌అప్ ఏరియా సుమారు 600 చదరపు అడుగులు ఉండి, ఆట స్థలం, అధ్యయన ప్రాంతం, వంటగది, నిల్వ గది మరియు టాయిలెట్ వంటి అన్ని అవసరమైన సదుపాయాలు కలిగి ఉండాలని చెప్పారు. అలాగే ఈ డిజైన్ 30-40 మంది పిల్లలు మరియు 10 మంది పెద్దలు సౌకర్యవంతంగా ఉపయోగించగల విధంగా ఉండాలని సూచించారు. డిజైన్ సమర్పించే ఆర్కిటెక్టులు మరియు కన్సల్టెంట్లు ప్రాజెక్ట్ రూపకల్పనతో పాటు అమలు దశలో సాంకేతిక సహకారం అందించగల సామర్థ్యం కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపికైన ఉత్తమ డిజైన్ జిల్లాలోని ఇతర అంగన్‌వాడీ కేంద్రాలకు నమూనా ప్రాజెక్టుగా ఉపయోగించబడుతుందని తెలిపారు. డిజైన్ ప్రతిపాదనలను 2025 నవంబర్ 12 సాయంత్రం 5 గంటలలోగా సమర్పించవలసి ఉంటుందని చెప్పారు. ఆసక్తి గల ఆర్కిటెక్టులు తమ ప్రతిపాదనలు collectorbdd@telangana.gov.in అనే ఇమెయిల్‌కి పంపవచ్చని తెలిపారు. సమర్పించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల సాంకేతిక నిపుణులతో కూడిన కమిటీ పరిశీలించనుంది. మూల్యాంకన సమయంలో కార్యాచరణ, ఆవిష్కరణ, స్థానిక పదార్థాల వినియోగం, ఖర్చు సమర్థత, స్థిరత్వం మరియు ప్రతిరూపణ సాధ్యత వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోబడతాయని ఆయన పేర్కొన్నారు. కమిటీ తీసుకునే నిర్ణయం తుది నిర్ణయంగా పరిగణించబడుతుంది. జిల్లాలోని చిన్నారుల అభివృద్ధి, భద్రత, సృజనాత్మక వాతావరణం మరియు విద్యా నాణ్యత పెంపు కోసం అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి అత్యంత ప్రాధాన్యమైందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్య భావనతో ఆర్కిటెక్టులు, ఇంజనీర్లు, డిజైన్ నిపుణులు ఈ డిజైన్ ఛాలెంజ్‌లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం జిల్లాలో ఆవిష్కరణాత్మక దృక్పథానికి దోహదం చేసి, చిన్నారుల కోసం సురక్షితమైన మరియు స్ఫూర్తిదాయకమైన నేర్చుకునే వాతావరణాన్ని సృష్టించడంలో మైలురాయిగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు

## మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఆటో బైక్ ఢీ భాస్కర్‌కు తీవ్ర గాయం



**చట్టం / ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద గురువారం సాయంత్రం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఎదురెదురుగా వచ్చిన ఆటో-బైక్ ఢీకొనడంతో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఎల్లారెడ్డి మండలం రుద్రారం గ్రామానికి చెందిన భయగోని భాస్కర్ (ద్విచక్ర వాహనం నంబర్ AP25C9540) ఎల్లారెడ్డి నుండి స్వగ్రామానికి వెళ్తుండగా, నాగిరెడ్డిపేట్ మండలం జప్తి జాన్కంపల్లి గ్రామానికి చెందిన గణేష్ నడిపిస్తున్న ఆటో (TS16UB0035) ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ఈ ప్రమాదం తీవ్రతకు భాస్కర్ కాలు విరిగింది. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ సేవలకు కాల్ చేసి, గాయపడిన వ్యక్తిని ప్రాథమిక చికిత్స అనంతరం సమీప ఆసుపత్రికి తరలించారు. చూసిన వారంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. రోడ్లపై జాగ్రత్త తప్పితే జీవితం ప్రమాదంలో పడుతుంది. అంటూ స్థానికులు విచారం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న శ్రీనివాస్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన మంగళపల్లి శ్రీనివాస్ సంవత్సరాల నుండి అంబేద్కర్ యువజన సంఘం లో అలాగే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంస్థ ఆధ్వర్యంలో (ప్రైవేటు) పారా లీగల్ వాలంటీర్ గా ఎన్నో స్వచ్ఛంద సంస్థ కార్యక్రమంలో పాల్గొని సేవా కార్యక్రమాలు చేపట్టినందుకుగాను దక్కిన గొప్ప గౌరవం. స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ వారు హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థలలో స్వచ్ఛందంగా సేవ కార్యక్రమాలు నిర్వహించిన వారికి స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో సిటీ సెంటర్ కల్చరల్ ఆడిటోరియం ముషీరాబాద్ హైదరాబాదులో భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన వారందరికీ ముఖ్య అతిథుల చేతుల మీదుగా నేషనల్ అవార్డు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ నేషనల్ అవార్డు మంగళపల్లి శ్రీనివాస్ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ అవార్డుల కార్యక్రమంలో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ డాక్టర్ టీవీ రామకృష్ణ ఫిలిం రెడ్డి మల్ల రమేష్ వ్యవస్థాపక సభ్యులు, డాక్టర్ గూడూరు చెన్నారెడ్డి, శంషాబాద్ ఎంఈఓ డాక్టర్ ఇస్లావత్కాసన నాయక్ ల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీత మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డు బహుకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ అవార్డు తీసుకోవడం వల్ల నాకు మరింత బాధ్యత పెరిగిందని రానున్న రోజుల్లో బాధ్యతగా పనిచేసే ఇంక సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన, పోక్సో లపై అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం మెదక్ ప్రతినిధి :** బాల్యవివాహాలు జరగవద్దనీ, డ్రగ్స్ నిర్మూలన, ఫోక్సో చట్టం పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మూలించాలని, బాల కార్మికులు లేకుండా చూడాలని, బాలల హక్కులను రక్షించాలని సూచించారు. డ్రగ్స్ నిరోధకం, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించి యువతి యువకులు సన్మార్గం వైపు వెళ్లే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు ఆర్డీవో రమాదేవి శ్రేణి ఆర్డీవో మహమ్మద్ అహ్మద్ , జిల్లా శ్రీ శిశు సంక్షేమ సంక్షేమ శాఖ హేమా భార్గవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధితుడికి అప్పగించిన ఎస్సై శేఖర్ రెడ్డి



**చట్టం: శంకరపట్నం :** మిస్సింగ్ మొబైల్ ఫోన్లను సి ఇ ఐ ఆర్ పోర్టల్ లో అప్‌లోడ్ చేయగా, వాటిని గుర్తించిన పోలీసులు తిరిగి బాధితుడికి అప్పగించారు. ఈ మేరకు శంకరపట్నం మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఓదెల కార్తీక్ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గురువారం అతనికి ఎస్సై శేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఎవరైనా తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న పక్షంలో, వాటి వివరాలను వెంటనే మిస్సింగ్ మొబైల్స్ సి ఈ ఐ ఆర్ పోర్టల్లో అప్‌లోడ్ చేయాలి. తద్వారా మొబైల్ గుర్తించబడినప్పుడు దానిని తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటుందని ఎస్సై తెలిపారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి



**చట్టం, లోకేశ్వరం :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం కిష్టాపూర్ గ్రామంలో గురువారం జిల్లా పోలీసుల అధికారుల నేతృతంలో గ్రామస్తులతో ప్రత్యేక సైబర్ క్రైమ్ అవగాహన గ్రామస్తులకు అందించారు. ఈ సందర్భంగా సైబర్ వారియర్ రాజేష్ వారు మాట్లాడుతూ... మన దేశంలోనే కాకుండా రాష్ట్రంలో జిల్లాలో ఆయా మండలాల్లో గ్రామాలలో కూడా సైబర్ నేరగాళ్ల దాడి రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా చరవాణి ద్వారా ఆర్డర్ పెట్టుకోవద్దని దాని ద్వారానే మోసపోతున్నామని సేవర్ నేరగాళ్లకు ఇది మన డాటాతో పాటు స్కాన్ చేసి మన ఖాతాలో ఉన్న డబ్బును కాజేస్తున్నారని ప్రతి ఒక్కరూ అనుమానాస్పద ఫోన్లు వస్తే నేరుగా పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారావు హెడ్ కానిస్టేబుల్ సాయి ప్రశాంత్ పిసి సఫదర్ రాజేశ్వర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు

- ఇంటింటి ప్రచారంలో దామోదర రాజనర్సింహ, భోజ్జు పటేల్, విఠల్



**చట్టం నేరడిగొండ ;** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రచారం వేగం పుంజుకుంది. రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆడే గజేందర్ లు కలిసి నేరడిగొండలో ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, నేతలు ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో పలు కాలనీల్లో ఇంటింటి తిరిగి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ విజయం ఖాయమని నమ్మకంగా తెలిపారు. "ఎటు చూసినా కాంగ్రెస్ తరంగమే కనిపిస్తోంది. ప్రజలు నవీన్ యాదవ్‌నే తమ నాయకుడిగా భావిస్తున్నారు. మా కష్టసుఖాల్లో మాతో ఉంటూ, సేవ చేసిన నాయకుడిని తప్పక గెలిపిస్తాం అని ప్రజలు చెబుతున్నారు" అని నేతలు పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



**చట్టం మెదక్ ప్రతినిధి :** వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ.డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటిన జిల్లా ఎస్పీ, అనంతరం సిబ్బంది పరేడ్‌ను తనిఖీ చేశారు. సిబ్బందికి అందించిన కిట్ బాక్స్‌లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కిట్ ఆర్టికల్స్ నిర్వహణలో పరిశుభ్రత, శ్రద్ధ కనబరిచిన కానిస్టేబుల్ జితేందర్ కు జిల్లా ఎస్పీ రివర్డ్ మంజూరు చేశారు. తదుపరి స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, మరియు స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగాలని, స్టేషన్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఎస్.హెచ్.ఓ. శంకర్ సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులకు తాము కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో, యువతతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. స్టేషన్ పరిధిలో గల కేడీ, సస్పెక్ట్, రౌడీలను తరచూ చెక్ చేసి ఆన్లైన్‌లో నమోదు చేయాలని, అనుమానితులను పాపిలోన్ డివైస్ ద్వారా చెక్ చేయాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్స్‌గా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలని సూచించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1-5 పెండింగ్ లేకుండా చూసుకోవాలని, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి లాంగ్ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సైబర్ నేరాల నివారణకు స్కూల్స్, కళాశాలలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి రోజు 2 గంటల పాటు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, అనుమానాస్పద వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్‌ను తనిఖీ చేయాలని, డయల్ 100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తెచ్చిన CCTNS-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, TS COP, HRMS, ఈసాక్ష్య, టెక్ డాటం, iRAD దర్పణ్, CEIR, సైబర్ క్రైమ్ టూల్స్, CDR, CEIR పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాలు వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి పట్టు సాధించి నేరాల నియంత్రణలో వినియోగించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విధి నిర్వాహణలో అంకితభావంతో పని చేయాలని, ఎవరికైతే ఏ విధులు కేటాయించబడతాయో వాటిని సమయానికి పూర్తి చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. సిబ్బంది యొక్క పిల్లల చదువులను అడిగి తెలుసుకున్నారు. విధుల పరంగా ఎలాంటి సమస్య ఉన్నా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్, అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి, ఎస్బి ఇన్‌స్పెక్టర్ ఎస్ సందీప్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## సైబర్ జాగృత దినోత్సవం సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ పట్టణంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో "సైబర్ జాగృత దినోత్సవం" సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు, సైబర్ డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. స్టేడియంకు రాబోయే వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ అమర్ మాట్లాడుతూ, "ప్రతీ రోజు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. చిన్న పొరపాట్లు కూడా పెద్ద నష్టాలకు దారితీసే ప్రమాదం ఉంది. ప్రజలు ఇంటర్నెట్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ ట్రేడింగ్, బ్యాంకింగ్ సేవలను ఉపయోగించే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలి" అని సూచించారు. ఆయన ప్రజలు తరచుగా మోసపోతున్న ముఖ్యమైన మూడు రకాల సైబర్ నేరాలపై వివరంగా అవగాహన కల్పించారు:

Fake Trading Platforms - తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి పెట్టుబడులు దోచుకునే నకిలీ ట్రేడింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లు గురించి హెచ్చరించారు.

Fake IPO Scams - ప్రసిద్ధ కంపెనీల పేరుతో నకిలీ IPOలు చూపించి ప్రజలను మోసం చేసే పద్ధతులను వివరించారు.

Parttime Job (Investment Fraud) - ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మొదట చిన్న మొత్తంలో పెట్టుబడి అడిగి, తరువాత అధిక లాభాలను చూపించి పెద్ద మొత్తాలు వసూలు చేసే మోసాల గురించి వివరించారు. అలాగే ప్రజలు ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండటానికి కింది జాగ్రత్తలను తప్పని సరిగా పాటించాలన్నారు:గుర్తు తెలియని లింకులు లేదా యాప్‌లను డౌన్‌లోడ్ చేయకూడదు. బ్యాంక్ OTPలు, వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వకూడదు. నమ్మదగని ఆఫర్లు లేదా ఉద్యోగ ప్రకటనలను నమ్మకూడదు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కి కాల్ చేయాలి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలి. ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్ సిబ్బంది సయ్యద్, సతీష్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలనే లక్ష్యంగా ముందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం మెదక్ ప్రతినిధి :** అవినీతిని అంతమొందించి జిల్లాలో పారదర్శకత పాలనే లక్ష్యంగా ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎవరైనా అధికారులు, లేదా వాళ్ల సిబ్బంది, అధికారులకు అవినీతి ఆలోచన ఉంటే విరమింప చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా అధికారులకు సూచించారు. ప్రజల పట్ల ఉద్యోగులు జాలి కరుణ కలిగి ఉండి వృత్తిపట్ల నిబద్ధతగా ఉండాలన్నారు. పేదలను పీడించే అవినీతి ఉద్యోగుల భరతం పడతామన్నారు. ఉద్యోగులందరూ నీతి నియమాలు అలవర్చుకోవాలని సూచించారు. వీరి శాఖలో పేరుకు పోతున్న అవినీతిని కూకటి వేళ్లతో పెకలించడమే లక్ష్యంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు ప్రభుత్వ ఉద్యోగులేనని తెలిపారు. అధికారులందరూ ఏకధాటిగా అవినీతిపై ఉక్కు పాదం మోపాలన్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత మెదక్ జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. అనంతరం అవినీతిపై ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఏ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగారావు, మెదక్ ఆర్డిఓ రమాదేవి, అధికారులు తదితరులు ఉన్నారు.

## దేవదాయ శాఖ కమిషనర్ను కలిసిన బాసర ఆలయ ఈ ఓ



**చట్టం, బాసర :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దేవదాయ శాఖ కమిషనర్ హరీష్‌ను, బాసర ఆలయ కార్య నిర్వాహణాధికారి అంజనీ దేవి కలిశారు. ఈ సందర్భంగా ఆమె కమిషనర్‌ను పూలమాలతో ఆహ్వానించి, అమ్మవారి శేష వస్త్రాలు, లడ్డు ప్రసాదాలను బహూకరించారు. కార్యక్రమంలో ఏఈఓ సుదర్శన్ గౌడ్, ప్రధాన అర్చకుడు సంజీవ్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు కమిషనర్‌ను అమ్మవారి శేష వస్త్రాలతో సన్మానించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం బాసర ఆలయ నిర్వహణాధికారి అంజనీ దేవి మాట్లాడుతూ, బాసర ఆలయ మాస్టర్ ప్లాన్ ఇప్పటికీ పెండింగ్‌లో ఉందని, అప్రూవల్ ఇవ్వాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై ఆలయ పూజారులతో కలిసి చర్చించారు. దీనికి స్పందించిన నూతన కమిషనర్ హరీష్, బాసర ఆలయ అభివృద్ధి పట్ల పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, బాసర ఆలయ నిర్మాణం, విస్తరణ పనులు వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాసర ఆలయ అభివృద్ధి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వారసత్వానికి కీలకమని పేర్కొంటూ, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఆలయాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కమిషనర్ తెలిపారు.

## ఆష్ట గ్రామ నూతన బిసి జేఏసీ కార్యవర్గం ఎన్నిక



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ మండలం ఆష్టా గ్రామంలో గురువారం నూతన బీసీ జేఏసీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లోలం మురళి, ఉపాధ్యక్షులుగా, సాకలి గంగాధర్, సురుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి, సార్థ పోశెట్టి, ప్రధాన కార్యదర్శి, గుండ్ల ముత్యం, కోశాధికారి, శాల భోజన్న, ఉప కోశాధికారి, ఎస్.కె మీనాజ్, సెక్రటరీ, ఔసలి ప్రసాద్, సలహాదారులు ఎస్కే సాజిద్, 12 మంది సభ్యులు పోనీ ప్రశాంత్, టి నవీన్. రఘువులు, సౌదాది సాయి రెడ్డి, గంగాధర్, చిన్నన్న, శంకర్, తిరుపతి, ముత్యం, శంకర్, రత్నాకర్, లను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అయ్యప్ప భక్తుడు గురు స్వామి యాదగిరి గోవర్ధన్ కు ఆక్సిజన్ మిషన్ అందజేత



**చట్టం గంగారం:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన అయ్యప్ప భకుడు యాదగిరి గోవర్ధన్ గురుస్వామి ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ మాధవ శంకర్ అధ్యక్షుడు సైప సురేష్ కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి క్యాషియర్ దొడ్డ రవీందర్ రోటరీ క్లబ్ నర్సంపేట అధ్యక్షులు బాదం రంజిత్ ధర్మశాస్త్ర సేవ సమితి అధ్యక్షులుశ్రీరామ్ కిరణ్ కార్యదర్శి మాలే రాజేష్ ఉపాధ్యక్షులు ప్రతాపని శ్రీకాంత్ క్యాషియర్ గందు నవీన్ ల సహకారంతో 60 వేల రూపాయల విలువ గల ఆక్సిజన్ మిషన్ అందివ్వడం జరిగింది అధ్యక్షులు సైప సురేష్ మాట్లాడుతూ గోవర్ధన్ గురుస్వామి కొత్తగూడా మండలంలో ఎంతోమంది అయ్యప్ప స్వామి మాలదారులకు మార్గదర్శకంగా నిలిచారు అన్నారు తనకు ఎల్లవేళలా అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. తనకు ఆక్సిజన్ మిషన్ అందించిన నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి కమిటీ సభ్యులందరికీ గోవర్ధన్ గురుస్వామి కృతజ్ఞతలు తెలియజేశారు

## విద్యా శాఖ సమాచారాన్ని సిద్ధం చేసుకోండి

- జిల్లా విద్యాధికారి రాజేందర్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** మహా ముత్తారం మండలం ములుగు పల్లె గ్రామాన్ని ఈనెల 8 నుంచి 15 వరకు ఆల్ ఇండియా సర్వీస్ ట్రైని ఉద్యోగులు ఫీల్డ్ స్టడీ మరియు రీసెర్చ్ కార్యక్రమంలో భాగంగా రావడం జరుగుతుందని ముఖ్యంగా ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో కేంద్ర రాష్ట్ర పథకాల ద్వారా అమలుతున్న విద్యా కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తారని కాబట్టి అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు పూర్తి సమాచారంతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దుమల్ల రాజేందర్ కోరారు. అందులో భాగంగా ములుగు పల్లె ఉన్నత పాఠశాలను సందర్శించి ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి తగు సలహాలు సూచనలు చేశారు ఆల్ ఇండియా ట్రైనింగ్ సర్వీస్ ఉద్యోగులు భూపాలపల్లి జిల్లాలోని మహా ముత్తారం మండలంలోని ములుగు పల్లి గ్రామాన్ని ఎంచుకోవడం జరిగిందని వారి ఫీల్డ్ స్టడీలో భాగంగా ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న కార్యక్రమాలను తెలుసుకోవడం జరుగుతుందని కాబట్టి ఉపాధ్యాయులు అందరూ వాటికి సంబంధించి డేటాను సిద్ధం చేసుకుని వారికి సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్ తగిన విధంగా సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సకరం నాయక్, భూపాలపల్లి మండల విద్యాధికారి దేవా నాయక్, డి సి ఈ బి అదనపు కార్యదర్శి చల్లా కిషన్ రెడ్డి, ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, అనిల్ నాయక్, కామిడి సతీష్ రెడ్డి, ఎస్ చంద్రకళ, జి సుధాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొంకల గీతారెడ్డి, సంపంగి సదయ్య, పాపి శెట్టి, నాగరాజు, కుత్తాటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 8న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం నవంబర్ 8, శనివారం రోజున హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని రాజ్‌బహదూర్ గౌర్ హాల్‌లో జరగనుంది. రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో, విద్యా మరియు ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శాసనసభ ఆమోదించిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపి ఆరు నెలలు గడిచినా స్పందన రాకపోవడంతో, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బంధు మరియు ఇతర ఆందోళన కార్యక్రమాలపై సమీక్ష జరగనుందని తెలిపారు. అదేవిధంగా, బీసీలకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి ఆ నిర్ణయాన్ని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చే విధంగా రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి ఆలోచనలు జరగనున్నాయి. బీసీ డిమాండ్ల సాధన కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను కూడా ఈ సమావేశంలో రూపొందించనున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఆహ్వానితులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అట్టహాసంగా ప్రారంభమైన 11 వ జోనల్ మీట్



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో రాజన్న సిరిసిల్ల జోన్ లో నీ బాలికల అండర్ 14,17,19 విభాగం సంబంధించిన గేమ్స్ ఈరోజు ప్రారంభం అయ్యాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మెదక్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు,ప్రసన్న కుమార్ మాట్లాడుతూ మన దేశంలో మహిళలు పురుషుల కంటే కూడా స్పోర్ట్స్ లో ముందు ఉన్నారు అని అదేవిధంగా క్రికెట్ ప్రపంచ వరల్డ్ కప్ కూడా మహిళలు గెలవడం దేశానికి చాలా గర్వకారణం అని, విద్యార్థినులు మంచి క్రమశిక్షణను అలవర్చుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా మెదక్ టౌన్ సీఐ మహేష్, మాట్లాడుతూ స్పోర్ట్స్ కోట నుంచి కూడా మంచి ఉద్యోగాలు సాధించవచ్చని, గెలుపు, ఓటములు సహజమని, గెలుపు ఓటములు జీవితంలో కష్ట సుఖాల లాగా అనువహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ ప్రత్యూష, మెదక్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ప్రిన్సిపాల్ లు రఘునందన్, శ్రీనివాస్, సత్యవతి, సంధ్యారాణి, అనురాధ, శిరీష, PD, PET, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గురువారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ కి వారికి రావలసిన పెండింగ్ జీతాలు మరియు ఇతర అలవెన్స్లు, పి ఆర్ సి బకాయిలు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రావాల్సిన 2 నెలల వేతనాలు అనగా సెప్టెంబర్, అక్టోబర్ 2025 మరియు 7 నెలల పి ఆర్ సీ ఏరియర్స్ తక్షణమే చెల్లించాలని జిల్లా డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్ కి జిల్లా ఎన్ హెచ్ ఎం కి ఉద్యోగుల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సాయిబాబా సిద్దిపేట మాట్లాడుతూ... గత 2 నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు పస్తులు ఉంటూ కుటుంబాన్ని పోషించు కోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ప్రభుత్వ ఉద్యోగుల లాగానే వీరికి కూడా ప్రతినెలా 1వ తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు , చెల్లించని పక్షాన ఈ నెల 17 నవంబర్ 2025 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు హైదరాబాద్ కమీషనర్ కార్యాలయం హైదరాబాద్ కోటి వద్ద మహాధర్నా చేస్తామని ప్రభుత్వానికి తెలియజేశారు. ఎన్హెచ్ఎంలో దాదాపు 78 క్యాడర్లలో సుమారు 17,541 మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో గత అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగులు నిత్యం క్రింది స్థాయి ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ అనేక ప్రాంతాల నుండి విధులకు హాజరవుతుంటారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు పేద, మధ్య తరగతి చెందినవారు. ప్రతి నెలా 1వ తేదీన జీతం అందితే తప్ప వారి కుటుంబాలు నడవని పరిస్థితి లేదు. గత సెప్టెంబర్, అక్టోబర్ 2025 (2 నెలల) జీతాలు అందకపోవటంతో ఉద్యోగులు పరిస్థితి దయానీయంగా ఉన్నది. ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులు, కుటుంబ పోషణ కష్టంగా ఉన్నది. ఇట్టి విషయమై గతంలో అనేక సందర్భాలు తమరికి జిల్లా స్థాయి అధికారులకు వినతులు ఇవ్వటం జరిగింది. కాని నేటి వరకు కూడా జీతాలు అందలేదు. పై సమస్యలు వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కావున సహృదయముతో అలకించి మా సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సిద్దిపేట జిల్లా నాయకులు లగిశెట్టి రాజు సాయిబాబా అశోక్ సోఫాన్ రాథోడ్ వెంకటేశ్వర్లు రవికుమార్ నాగమణి హమీద మరియు ఝాన్సీలు పాల్గొన్నారు .

## అంతిమయాత్రలో పాల్గొన్న సోదా రామకృష్ణ



**చట్టం / పరకాల ;** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డుకు చెందిన (న్యూస్ 10 రిపోర్టర్) ప్రముఖ ఫోటోగ్రాఫర్ గా సుదీర్ఘకాలం పనిచేసినటువంటి సూదమల్ల శ్రీనివాస్ ఏడాది కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి 9 గంటల సమయంలో ఎంజిఎంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వారి పార్థివ దేహానికి పూలమాలతో నివాళులు అర్పించి, వారి అంతిమయాత్రలు పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, నాయకులు పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమౌళిని పరామర్శించిన చల్లా..



**చట్టం / పరకాల ;** పరకాల మండలం పోచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గడ్డం చంద్రమౌళి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలను మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ మృతి నివాళులర్పించిన తోటి ఫొటోగ్రాఫర్స్



**చట్టం/పరకాల:** ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్ సంఘానికి శాశ్వత సభ్యుడైన పరకాలకు చెందిన సూధమల్ల శ్రీనివాస్ గత రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతికి జిల్లా ఫోటోగ్రాఫర్ సంఘం తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా సంఘం తరపున రూ.60 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీధర్, జిల్లా ఆర్గనైజర్ కోడెపాక భాస్కర్, అవుట్డోర్ అధ్యక్షుడు కృష్ణ, టౌన్ అధ్యక్షులు చందర్ బాబు రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చట్టం ఆర్మూర్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా వ్యతిరేక విధానలపై పోరాడిన కాంగ్రెస్ నాయకులపై అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల్లో భాగంగా గురువారం రోజు రోజు కోర్టుకు హాజరు అయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మీర్ మాజీద్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మీసాల రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉస్మాన్, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బోడమీది బాలకిషన్, మైనార్టీ అధ్యక్షులు హబీబ్.

## పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్



**చట్టం /హనుమకొండ:** పరకాల లోని ధనలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత పత్తిని కొనుగోలు చేశారని, రైతులు తమ పంట ఉత్పత్తిని విక్రయించేందుకు కపాస్ యాప్ లో నమోదు చేస్తున్నారా అని, తేమశాతం ఎలా పరిశీలిస్తున్నారని, జిన్నింగ్ మిల్ పరిధిలో ఎంత కాటన్ రానుందనే వివరాలను మార్కెటింగ్ అధికారులు, సీసీఐ అధికారులు కలెక్టర్ కు వివరించారు. మూడు రోజుల క్రితం జిన్నింగ్ మిల్లు లో పత్తి కొనుగోలు ప్రారంభమైందని, ఇప్పటివరకు పత్తి కొనుగోలు కేంద్రానికి 13 మంది రైతులు 140 క్వింటాల పత్తిని తీసుకురాగా కొనుగోలు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. పత్తి కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన పత్తిని త్వరగా కొనుగోలు చేయాలని, పత్తిని విక్రయించిన రైతులకు త్వరగా డబ్బులు వారి ఖాతాకు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాట్లను అధికారులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, సీసీఐ అధికారి ప్రకాష్, పరకాల మార్కెట్ సూపర్వైజర్ వేణుగోపాల్, ఇతర అధికారులతో పాటు జిన్నింగ్ మిల్లు యాజమాన్యం, రైతులు పాల్గొన్నారు..

## ఎస్సీ కార్పొరేషన్ నోటిఫికేషన్ విడుదల చేయాలని బీఎస్పీ డిమాండ్



**చట్టం సిద్దిపేట, ప్రతినిధి :** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు కొండపలకల సంపత్ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి మరియు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ హాజరయ్యారు.ఈ సందర్భం లో వారు మాట్లాడుతూ,ఎస్సీ సమాజానికి చెందిన నిరుద్యోగ యువత, విద్యావంతులు, చిన్న వ్యాపారాలకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు వేలాది గా అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. 2021 సంవత్సరంలో గత ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సీ కార్పొరేషన్ నోటిఫికేషన్ తరువాత, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు అయినా కొత్త నోటిఫికేషన్ విడుదల చేయడంలో విఫలమైంది అని తీవ్రంగావిమర్శించారు.నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి, చిన్న వ్యాపార రుణాలు, ఆర్థిక స్వావలంబన కోసం ఎస్సీ కార్పొరేషన్ నోటిఫికేషన్ అత్యవసరమని వారు స్పష్టం చేశారు.ఎస్సీ యువత భవిష్యత్తు, జీవనోపాధి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. తక్షణమే ఎస్సీ కార్పొరేషన్ నోటిఫికేషన్ విడుదల చేయాలి.లేకపోతే బీఎస్పీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుంది" అని బీఎస్పీ నాయకులుహెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్, సిద్దిపేట అసెంబ్లీ ఇన్చార్జి పంగ బాబు, కోశాధికారి కర్రె హరికిరణ్, మండల అధ్యక్షులు లింగం, చిట్యాల శ్రీనివాస్, ఎనగందుల శంకర్, నాయకులు మైల్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇంటర్ దశ కీలకం

- **శ్రద్ధగా చదవాలి, మంచి మార్కులు సాధించాలి**
- **ఇంటర్ బోర్డు స్పెషల్ ఆఫీసర్ కిషన్**



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక) :** విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశ ఎంతో కీలకమైందని ఇంటర్మీడియట్ బోర్డ్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి కిషన్ అన్నారు. ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కిషన్ గురువారం సిద్దిపేట జిల్లా దుబ్బాకలో పర్యటించారు. దుబ్బాక పట్టణంలోని వాగ్దేవి, ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలు, లచ్చ పేట లోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలను, రామక్కపేటలో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలను ఆయన తనిఖీ చేశారు. కళాశాలల్లో మౌలిక వసతులు, ప్రయోగశాలలు, కళాశాలల నిర్వహణకు సంబంధించిన అన్ని రికార్డులు, అడ్మిషన్ రిజిస్టర్లు, తరగతుల నిర్వాణకు సంబంధించిన అనుమతి పత్రాలు, బోధనా సిబ్బంది వివరాలను, ఆయా కళాశాలల్లో సీసీ కెమెరాలను పరిశీలించి, అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పలు సూచనలు చేశారు. విద్యార్థులు పరీక్షలంటే ఎలాంటి భయం లేకుండా ఉండాలన్నారు. పాఠ్యాంశాలను పూర్తిగా చదువుకొని, రోజుకు ఒకసారైనా ప్రశ్నలకు జవాబులు రాస్తూ ఉంటే బాగా గుర్తుంటాయని అన్నారు. రాత్రి 10 గంటల వరకు చదువుకొని నిద్రపోవాలన్నారు. ఉదయం నాలుగు నుంచి ఆరు గంటల వరకు చదువుకుంటే పాఠ్యాంశాలు బాగా గుర్తుంటాయన్నారు. ముఖ్యంగా చదువుతోపాటు క్రమశిక్షణ కూడా బాగా అలవర్చుకోవాలన్నారు. బాగా చదువుకోవడం, మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవడం ద్వారా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, చదువు చెప్పిన ఉపన్యాసకులకు, కళాశాలకు, సొంత ఊరికి, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టాలన్నారు. తమకన్నా పెద్దవారిని గౌరవించడం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ ఇ. శివకుమార్, వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి కరుణాకర్ రెడ్డి, ఎస్ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి ప్రభాకర్, మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ బుచ్చిబాబు, రామక్కపేట రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ శోభ రాణి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం

- **పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం**
- **అంగరంగ వైభవంగా నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం**



**చట్టం/ పరకాల:** గురువారం పరకాల మండలం నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.అంతకుముందు డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.... పరకాల నియోజకవర్గంలోని నాగారం గ్రామంలో ప్రథమంగా ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని తెలిపారు.నాగారం గ్రామంలోని సిద్దోజు సరిత, తూముల స్వరూప, కలకొండ రమాదేవి, బొజ్జ శ్రీమతి, జాలిగపు శోభ, చిట్టిరెడ్డి భాగ్యలక్ష్మి, గౌరు శిరీషా గార్ల ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వసతి గృహాల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించిన



**రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

**చట్టం, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:–** జిల్లాలోని వసతి గృహాల నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ, ఆహార నాణ్యత, సానిటేషన్ తదితర అంశాలపై గురువారం విక్టోరియా మెమోరియల్ హోంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, గురుకులాల ఆర్సీఓలు, డిసీఓలు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో విద్య, ఆరోగ్యం, పోషణ, సానిటేషన్ రంగాలను అభివృద్ధి చేయాలని సంకల్పించింది. అందుకు అనుగుణంగా ప్రతి వసతి గృహం శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, విద్యా ప్రమాణాల విషయంలో నిబద్ధతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. తమ పరిధిలోని వసతి గృహాలను ప్రత్యేక అధికారులు నిరంతరం తనిఖీ చేసి, హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ అంశాలపై నివేదికలు సమర్పించాలి అని ఆదేశించారు. ప్రతి విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ కార్డు రూపొందించి, ఆర్బీఎస్కే బృందాల ద్వారా షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలి అన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మరింతగా పేర్కొంటూ,,వసతి గృహాల్లో నాణ్యమైన కూరగాయలు, ఆహార పదార్థాలు మాత్రమే వినియోగించాలి. రాత్రి వేళల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి. డైనింగ్ హాల్స్, టాయిలెట్లు, స్టడీ రూమ్స్, కిచెన్ షెడ్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచడం తప్పనిసరి. ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తమ పరిధిలోని వసతి గృహాలను నిత్యం తనిఖీ చేయాలి. నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి రామరావు, ఎస్టీ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి దేవి, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, గురుకులాల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## భైంసా–బాసర రహదారిపై పోలీసుల తనిఖీలు



**చట్టం, ముధోల్ :** ముధోల్ మండలంలోని కంటి ఆసుపత్రి సమీపాన గురువారం భైంసా-బాసర రహదారిపై గురువారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఏఎస్ఐ రఫ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను ఆపి పత్రాలు పరిశీలించారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను నిలిపి వివరాలు సేకరించారు. రహదారిపై క్రమశిక్షణ పాటించేలా డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రత, చట్టం-శాంతి పరిరక్షణలో భాగంగా ఈ తనీకీలు జరుగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు. తనీకీల సమయంలో లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు పరిశీలించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసులు హెచ్చరించారు. పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేశారు. ప్రజలు చట్టపరమైన నిబంధనలు కచ్చితంగా పాటించాలని పోలీసులు సూచించారు. సమాజ శాంతి భద్రత కోసం పోలీసులు నిరంతరం తనీకీలు కొనసాగిస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎంపీడీవో తహేరా బేగం



**చట్టం / ఎల్లారెడ్డి :** మండల పరిధిలోని మీసాన్ పల్లి గ్రామపంచాయతీలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని ఎంపీడీఓ తహేరా బేగం మరియు ఎంపీఓ ప్రకాష్ పరిశీలించారు. గ్రామస్థులతో సమావేశమై ఇళ్ల నిర్మాణ స్థితిగతులపై సమగ్రంగా ఆరా తీశారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో తెలుసుకొని సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ తహేరా బేగం మాట్లాడుతూ ప్రతి అర్హులైన కుటుంబం కట్టుదిట్టమైన ఇండ్లలో నివసించాలనే ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతోంది. అందువల్ల ఇళ్ల నిర్మాణంలో నాణ్యత, వేగం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం ఎంపీఓ ప్రకాష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిని వేగవంతం చేసేందుకు గ్రామస్థులు, అధికారులు కలిసికట్టుగా పని చేయాలి. నిధుల వినియోగం సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ నిరంతరంగా కొనసాగుతుంది అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈ నెల 7న వందేమాతర గేయం సామూహిక గీతాలాపన

- **జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్**



**చట్టం మెదక్ ప్రతినిధి :** వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిందని, ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/స్థానిక సంస్థల/ఎయిడెడ్/ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమ సంబంధిత ఫోటోలు, వివరాలతో అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ముధోల్ నియోజకవర్గం (బిఎస్పీ) నూతన అధ్యక్షుడిగా గడపాలే శ్రీధర్ నియామకం



**చట్టం, ముధోల్ :** ముధోల్ నియోజకవర్గానికి చెందిన గడపాలే శ్రీధర్ బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) నూతన అధ్యక్షులుగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్య అంశాలను ప్రస్తావించారు. గడపాలే శ్రీధర్ మాట్లాడుతూ..., "ఈ బాధ్యత నాపై పెట్టిన పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు. ముధోల్ నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసే కర్తవ్యాన్ని నేను మరింత బలోపేతం చేస్తాను. డా. బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే చూపిన మార్గంలో సామాజిక న్యాయం, సమానత్వం, విద్య, ఆత్మగౌరవం కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని అన్నారు. "పార్టీ విస్తరణ, గ్రామస్థాయిలో బూత్ కమిటీల బలోపేతం, యువతకు రాజకీయ అవకాశాలు, మహిళలకు నాయకత్వ అవకాశాలు కల్పించడంలో ప్రత్యేక దృష్టి పెట్టబడుతుంది. ఇక్కడి ప్రజల అభివృద్ధి కోసం పార్టీ విధానాలను ఇంటింటికీ తీసుకెళ్లే కార్యక్రమాలు చేపడతాం" అని తెలిపారు. నియోజకవర్గంలోని పేద, వెనుకబడిన వర్గాల స్వరాన్ని బలంగా ప్రతినిధ్యం వహిస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని గడపాలే శ్రీధర్ హామీ ఇచ్చారు.

## ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కమిషనర్ గోపిని కోరిన ఎమ్మెల్యే రామారావు పటేల్



**చట్టం, భైంసా :** ముధోల్ నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న వ్యవసాయ విస్తరణాధికారుల (ఏఈఓ) పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు. గురువారం హైదరాబాదులో వ్యవసాయ శాఖ కమిషనర్ గోపిని ఆయన కలిశారు. రైతులు పంటలపై సాంకేతిక సలహాలు పొందడంలో ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. ఈ రబీ సీజన్లో యూరియా, డీఏపీ వంటి ఎరువులు కొరత లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించాలని కోరారు. కౌలు రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగం బలోపేతానికి సిబ్బంది లోటు తక్షణమే పూరించాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

## విద్యార్థుల మొండి బకాయిలపై నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

- **ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్**



**చట్టం,షాద్నగర్ ప్రతినిధి:–** విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని ఏఐఎస్ఎఫ్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని ఆరోపిస్తూ ఏఐఎస్ఎఫ్ నేతలు షాద్నగర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులపై ప్రభుత్వం పరోక్ష దాడి చేస్తోంది. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 10,500 కోట్ల రూపాయలకు చేరుకున్నా ప్రభుత్వం మాత్రం మౌనంగా ఉంది. ఇది విద్యార్థుల భవిష్యత్తును చీకటిలోకి నెట్టే చర్య అని విమర్శించారు. ఏఐఎస్ఎఫ్ సభ్యులు మాట్లాడుతూ---గత మూడు రోజులుగా రాష్ట్రంలో అనేక డిగ్రీ కళాశాలలు మూతపడినా ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపై మాత్రమే ఆసక్తి చూపుతూ, విద్యార్థుల సమస్యల పట్ల పూర్తిగా అసమర్థత ప్రదర్శిస్తోంది. విద్యార్థుల జీవితాలపై ఇలా రాజకీయ ఆటలు ఆడితే, ఇకపై ప్రభుత్వం రాజకీయ పతనం తప్పదని హెచ్చరించారు.వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ నిధులను విడుదల చేసి విద్యారంగాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆందోళనలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్ రాథోడ్, అనిల్ నాయక్, పవన్ నాయక్, మనోజ్, గణేష్, మాణిక్యం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS

## రాజ్యాంగ హక్కుల సాధన, రక్షణకై ఛలో ఢిల్లీ



**చట్టం సిద్దిపేట, ప్రతినిధి :** రాజ్యాంగ హక్కుల సాధన, రక్షణ కోసం జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో నవంబర్ 26న ఢిల్లీలో "ఛలో ఢిల్లీ" కార్యక్రమం నిర్వహించనున్నట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్ తెలిపారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఆయన జిల్లా మాలమహానాడు బృందంతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బైరి రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎందాకైనా పోరాటం చేయాలని, రాజ్యాంగ హక్కులను సాధించడమే లక్ష్యంగా మాలమహానాడు ఢిల్లీలో భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమం చేపడుతోందని తెలిపారు. దేశంలో ఉన్న అన్ని వర్గాల దళితులు, వెనుకబడిన వర్గాలు సమాన హక్కులు పొందే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగ హక్కుల సాధనకు సంబంధించి మాలమహానాడు కొన్ని ప్రధాన డిమాండ్లను ప్రకటించింది. పార్లమెంట్‌కు భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయ స్థాయిలో మాల, మహార్ మరియు అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో శాస్త్రీయమైన లెక్కలు లేకుండా జారీ చేసిన జీవో నంబర్ 99, 29లను రాజ్యాంగ విరుద్ధంగా పరిగణించి తక్షణమే పునఃసమీక్షించాలని కోరారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని, ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని ప్రస్తుత 15 శాతం నుండి 20 శాతానికి పెంచాలని, దళితులపై దాడులను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని బైరి రమేష్ అభ్యర్థించారు. న్యాయస్థానాల్లో, రాజ్యసభలో రిజర్వేషన్లు అమలు చేయాలని, భారత రాజ్యాంగాన్ని అన్ని ప్రాంతీయ భాషల్లో విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని ఆయన సూచించారు. కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించడంతో పాటు బ్యాగరి, కాటికాపరుల వృత్తులకు జాతీయస్థాయిలో తగిన గుర్తింపును కల్పించి, కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు అందించాలని, పాఠశాలల ప్రార్థనల్లో రాజ్యాంగ పీఠికను తప్పనిసరిగా చదవాలనే నిబంధన చేయాలని ఆయన కోరారు. నవంబర్ 26న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బైరి రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ ఎలుక దేవయ్య, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజయ్య, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరె కిషోర్, మీడియా ఇన్‌చార్జి జాల శ్రీనివాసు, దుంద్ర సుమన్, సాయి పరమేష్, సాయి శ్రీరామ్, బొల్లం రాజేష్, బైండ్ల నరేష్, మద్దూరు కనకయ్య, శ్రీరాముల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డా, సురభి శ్రీధర్ కు నంది అవార్డు



**చట్టం రామగుండం :** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాల కు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసర్చ్ స్ఫూర్తి అకాడమీ, స్ఫూర్తి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఆధ్వర్యంలో, బుధవారం రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ ముషీరాబాద్ లోని సిటీ కల్చర్ ఆడిటోరియంలో. వివిధ రంగాలలో సేవలందించిన సామాజిక సేవకులకు జాతీయస్థాయి అవార్డులు ప్రధానం చేశారు. దీనిలో భాగంగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సురభి శ్రీధర్ చేస్తున్న సేవలను గుర్తించి ప్రముఖుల చేతుల మీదుగా సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఆకుల రమేష్ నంది అవార్డు ను సురభి శ్రీధర్ కు అందించారు. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది నిస్సహాయులకు దాతల సహకారంతో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. తను తీసుకుంటున్న ప్రతి అవార్డు తను చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయం అందిస్తున్న ప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నానని తెలిపారు. సురభి శ్రీధర్ కు నంది అవార్డు రావడం పట్ల పలురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుకుంటున్నానని సురభి శ్రీధర్ తెలిపారు.

## హిందువుల మనోభావాలను దెబ్బతీశారు



**చట్టం రామగుండం :** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎన్టిపిసి గోదావరిఖని ప్రాంతాలలో నిన్న అర్ధరాత్రి సమయంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది సహకారంతో 46 దారి మైసమ్మ గుడులు కూల్చడం జరిగింది. ఈ అరాచకాన్ని నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా చౌరస్తా సమీపంలో కూల్చిన మైసమ్మ గుడి కూల్చిన చోటే పసుపు కుంకుమలు జల్లి, కొబ్బరికాయలు కొట్టి పునః ప్రతిష్టకు పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు అయోధ్య రవీందర్, సంతోష్ రెడ్డిలు మాట్లాడుతూ... అర్ధరాత్రి దొంగల్లాగా మైసమ్మ గుడులను తొలగించి, మెజారిటీ హిందువుల మనోభావాలను దెబ్బతీసిన మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ ని, సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దుశ్చర్యలతో హిందూ సమాజాన్ని చాలెంజ్ చేస్తే చూస్తూ ఊరుకోమని, కూల్చిన 46 దారి మైసమ్మ గుడులను వెంటనే మున్సిపల్ కార్పొరేషన్ తమ సొంత ఖర్చులతో నిర్మించి ఇవ్వాలని, లేనిపక్షంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు అయోధ్య రవీందర్, సంతోష్ రెడ్డి, రామ్మూర్తి గౌడ్, నాగుల మల్యాల సత్యం, అంజన్న, అడిగొప్పుల రాజు, మునగాల సంపత్, కోమల మహేష్, కొండపర్తి సంజీవ్ కుమార్, ముసుకుల భాస్కర్ రెడ్డి, సుల్వ లక్ష్మీ నరసయ్య, ఐత పవన్, గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, రాకేష్, విశ్వాస్, మడికొండ శ్రీనివాస్, పిడుగు కృష్ణ, శివరామకృష్ణ, బుంగ మహేష్, వివిధ గుడుల బస్తీ పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ నేచర్ సామాజిక సేవకుల ఆదర్శ సేవ



**చట్టం, బోథ్ :** బోథ్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై ఏర్పడిన ప్రమాదకర గుంతలను పూడ్చి, ప్రజల భద్రత కోసం ముందుకు వచ్చిన "బోథ్ నేచర్" సామాజిక సేవకులు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. మండల పరిధిలో గత కొంతకాలంగా వర్షాలు, వాహన రద్దీ కారణంగా రహదారులు దెబ్బతిన్నాయి. ఫలితంగా పలు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండటంతో, నేచర్ సంస్థ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రోడ్లను మరమ్మతు చేశారు. తమ వ్యక్తిగత నిధులతో, కష్టపడి గుంతలను పూడ్చి వాహనదారుల రాకపోకలకు సౌకర్యం కల్పించారు. సమాజం పట్ల బాధ్యతతో, ఇతరుల ప్రాణ రక్షణ కోసం చేసిన ఈ సేవా కార్యక్రమం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తోంది. మారుతున్న కాలంలో యువత రాష్ డ్రైవింగ్, నిర్లక్ష్యం వలన అనేక ప్రాణ నష్టం జరుగుతోందని, అలాంటి ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని నేచర్ సభ్యులు పేర్కొన్నారు. బోథ్ ప్రజలు కూడా వీరి సేవా మనసుకు ప్రశంసలు తెలిపారు. రహదారులను సురక్షితంగా మార్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఈ యువతను ఆదర్శంగా తీసుకోవాలని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నేచర్ సంస్థ అధ్యక్షుడు షేక్ అలీతో పాటు పురుషోత్తం, గొడిసెల రమణ గౌడ్, వైద్య సురేష్, అల్లకొండ పోతన్న, అబ్దుల్ రాహుఫ్, కొల ప్రశాంత్ తదితర సేవకులు పాల్గొన్నారు.

# మహిళా డెయిరీ ఏర్పాటుకు అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తిచేయాలి

- **త్వరలో నడికూడ, పరకాలలో బీఎంసీ ఏర్పాటు చేసి పాలు, పాల ఉత్పత్తుల విక్రయాలు**
- **పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**చట్టం /హనుమకొండ:** పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు కు సంబంధించిన అన్ని అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి దామెరలో ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతుల ప్రక్రియ, నిర్వహణ, తదితర అంశాలపై డిఆర్డిఓ, సహకార, పశుసంవర్ధక శాఖల అధికారులతో పాటు మహిళా డెయిరీ నిర్వాహకులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతులు, రిజిస్ట్రేషన్, పశు సంపద, ప్రాథమిక సభ్యత్వాల నమోదు, డెయిరీ నిర్వహణ, తదితర అంశాలను ఎమ్మెల్యే, కలెక్టర్ లు అధికారులు, డెయిరీ నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ కి పూర్తిస్థాయి బైలాస్ ను అధికారులు త్వరగా రూపొందించాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. మహిళా డెయిరీ కి గ్రామాల నుండి పాల సేకరణ మొదలుకొని బ్రాంచ్ మిల్క్ సెంటర్లకు, అక్కడినుండి డెయిరీకి తరలింపు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఇప్పటికే సంఘాలలోని సభ్యులకు ములుకనూరు డెయిరీలో శిక్షణ కార్యక్రమాలను ఇప్పించినట్లు తెలిపారు. త్వరలోనే నడికూడ, పరకాల మండలాలలో బ్రాంచ్ మిల్క్ సెంటర్లను ప్రారంభించి వాటి ద్వారా మహిళా డెయిరీ పాలు, పాల ఉత్పత్తులను విక్రయించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కో మండలంలో బీఎంసీలను ప్రారంభిస్తూ మహిళా డెయిరీని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికతో సాగుతున్నట్లు పేర్కొన్నారు. మధిర కంటే పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. పరకాల మహిళా డెయిరీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు దూరదృష్టితో, నిర్దిష్టమైన ప్రణాళికలతో ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు మార్కెట్లో ఉన్న ఇతర డెయిరీల ఉత్పత్తులు ఏవిధంగా విజయవంతంగా సాగుతున్నాయనే అంశాలపై అధ్యయనం కూడా చేసినట్లు పేర్కొన్నారు. సబ్సిడీపై ఎస్సీ ఎస్టీ బీసీ పాడి రైతులకు గేదెలను ఇప్పించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండు రోజుల్లో ప్రస్తుతం సభ్యత్వం ఉన్న 21 మంది ఆధార్ కార్డులు అందజేయాలని, ఫీజుబిలిటీ రిపోర్ట్ త్వరగా అందజేస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తవుతుందన్నారు. డెయిరీ నిర్వహణను సొసైటీ లోని మహిళలే నిర్వహణ బాధ్యతలు చేపడితే బాగుంటుందని, డెయిరీ ఆపరేషన్స్ లో ప్రాసెసింగ్, క్వాలిటీ చెకింగ్, తదితర అంశాలను అనుభవం ఉన్నవారితో ప్రారంభించాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటు నేపథ్యంలో మూడు వేల యానిమల్స్ కావాల్సి ఉండగా, ఎక్కడ లభిస్తాయనే వివరాలతో కూడిన ప్రతిపాదనలు పశుసంవర్ధక శాఖ అధికారులు రెండు రోజుల్లో అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హనుమకొండ డి ఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, ఇతర అధికారులతో పాటు మహిళా డెయిరీ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అవినీతికి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



- **జిల్లా డిఆర్డిఓ అధికారిని విజయలక్ష్మి**
- **ముధోల్ లో 15వ జాతీయ ఉపాధి హామీ సామాజిక ప్రజా వేదిక**
- **మండలంలో ఓ క్షేత్ర సహాయకురాలిపై వేటు**

**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 15వ సామాజిక తనిఖీలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం చేపట్టగా దీనికి ప్రత్యేక అధికారి జిల్లా డిఆర్డిఓ విజయలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడితే శాఖపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల కేంద్రమైన ముదుర్లోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 15 సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆమె పాల్గొన్నారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీలు జాతీయ ఉపాధి హామీ ఈజీఎస్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కూలి పనులతో పాటు మెటీరియల్ పేమెంట్ కింద మొత్తం రూపాలు 8 కోట్ల 76 లక్షల పనులు చేపట్టారు. సామాజికతానికి బృందాలు 2024 25 సంవత్సరంలో చేపట్టిన పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి గ్రామ గ్రామాన డిఆర్ఓలు వివరాలను సేకరించారు. అలాగే పనులకు వెళ్లిన కూలీలను నేరుగా కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు గ్రామ స్థాయిలో నిర్వహించిన గ్రామసభల్లో సామాజిక తనిఖీ బృందాలు గ్రామంలో చేపట్టిన పనులకు సంబంధించిన నివేదికలు చదివి వినిపించారు సామాజిక తనిఖీ బృందాలు మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావేదికలు గ్రామాల వారిగా నివేదికలను చదివి వినిపించగా మొత్తం ఉపాధి హామీలు కూలి పనులు రూపాలు నాలుగు కోట్ల 60 లక్షలు కేటాయించారు పంచాయతీరాజ్ శాఖకు మెటీరియల్ పనులు కింద రూపాలు మూడు కోట్ల 98 లక్షల రూపాయలను కేటాయించి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా చేపట్టినల్లో క్షేత్ర సహాయకులు ఒకరి బదులు మరొకరు పనులు చేపట్టడంతో పాటు ఒకే కుటుంబానికి రెండు జాబ్ కార్డులను అందించి నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు తెలిపారు తమ కుటుంబ సభ్యులకి పెద్ద మొత్తంలో లబ్ధి చేకూర్చే విధంగా సిబ్బంది వ్యవహరించడం చర్చాంశానియంగా మారింది. గ్రామాల్లో వేల సంఖ్యలో నాటిన మొక్కలు ఎండిపోవడం పట్ల అధికారుల ఆగ్రహం వ్యక్తం చేశారు కూలీల నుంచి డబ్బులు వసూలు చేయడంతో పాటు చేయని పనులకు ఖాతాలో డబ్బులు వేయడం పట్ల ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం ఉందన్నారు సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి పనులు చేపట్టాల్సి ఉండగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు దీంతో బాధ్యులైన క్షేత్ర సాయికురాలిపై సస్పెన్షన్ వేటు వేశారు అధికారుల సైతం తమ తీరును మార్చుకోవాలన్నారు పనులు పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు మండల వ్యాప్తంగా సిబ్బంది నుంచి రూపాలు 87 లక్షల 194 రూపాయలు రికవరీ చేయాలని వివిధ గ్రామాల క్షేత్ర సహాయకులకు ఆదేశించారు. ఇకనైనా తీరును మార్చుకోవాలని సిబ్బందికి స్పష్టం చేశారు డిఆర్డిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉపాధి పనులు పారదర్శకత జవాబుదారితనానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. సిబ్బంది సైతం బాధ్యతతో పనిచేయాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులకు చేపట్టిన పనులకు సంబంధించి రికార్డులను సామాజిక స్థానిక బృందాలకు ఇవ్వలేదు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ్ కుమార్, ఎంపీ ఓ శివకుమార్, శిరీష రెడ్డి, హెచ్ఆర్ మేనేజర్ సుధాకర్, విజిలెన్స్ ఆఫీసర్ నరసయ్య, హెచ్ఆర్సీ మహేష్ స్టేట్ టీం మానిటరింగ్ ప్రోగ్రాం మేనేజర్ అశోక్ దత్తు స్థానిక నాయకులు ఉపాధి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ పేరుతో కార్మికులను బలి చేయొద్దు

- **అవినీతి అధికారులను శిక్షించాలి**
- **సింగరేణిలో రాజకీయ జోక్యం అరికట్టాలి**
- **ప్రభుత్వం నుండి 48 వేల కోట్లు యాజమాన్య వసూలు చేయాలి**
- **సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**



**చట్టం మణుగూరు :** క్రమశిక్షణ పేరుతో కార్మికులను శిక్షించరాదని, క్రమశిక్షణ పై అధికారుల నుండి కింద కార్మికుల వరకు అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. గురువారం పీకే 2 వివిధ డిపార్ట్మెంట్ ల లో ఫిట్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ... సింగరేణిలో అనారోగ్యంతో ఉన్న కార్మికులు 16 లేదా 20 మాస్టర్లు చేయాలని, సంవత్సరం మొత్తం 100 నుండి 150 మాస్టర్లు కలిగి ఉండాలని నిబంధన సరైంది కాదన్నారు సింగరేణిలో క్రమశిక్షణ కొరకు చర్యలు తీసుకుంటామని యాజమాన్యం చెప్పడం సరైనది కాదన్నారు. క్రమశిక్షణ రాహిత్యానికి కారుకులెవరో తెలుసుకోవాలన్నారు. సింగరేణిలో కార్మిక నాయకులు, తదితరులు డ్యూటీలు చేయకుండా మస్టర్లు వేయించుకొని సంస్థకు నష్టాలు తెస్తున్నారని తెలిపారు. సింగరేణిలో అధికారుల అవినీతికి అడ్డే లేదన్నారు. సింగరేణిలో అనేక కుంభకోణాలు జరిగాయన్నారు. కుంభకోణాల కారకులైన వారందరినీ సస్పెండ్ చేయాలని తెలిపారు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందన్నారు వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గైర్హాజరు పేరుతో కార్మికులపై స్వారీ చేయరాదన్నారు సంస్థలు పై అధికారుల నుండి కింది కార్మికుల వరకు క్రమశిక్షణ చర్య తీసుకోవాలి అన్నారు. 24 గంటలు పని చేయాల్సిన యంత్రాలను ఎందుకు ఉపయోగించుకోవడం లేదన్నారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర గవర్నమెంట్ 48 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు వాటిని వసూలు చేయాలని డిమాండ్ చేశారు. వాటి ద్వారా సంస్థలో కొత్త యంత్రాలను కొనుగోలు చేయొచ్చని ఉత్పత్తి ఉత్పాదకతను పెంచడంలో వేగవంతం జరుగుతుందన్నారు. కారుణ్య నియామకలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మాచారపు లక్ష్మణరావు, వల్లూరు వెంకటరత్నం, వై రామ్మూర్తి, నంద ఈశ్వరరావు, కొడిశాల రాములు, సాయి కృష్ణ, ముత్యాల సుమన్ విల్సన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీమ్ ఇండియాతో మోదీ ముచ్చట్లు..!



**చట్టం కోరుట్ల :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని తన నివాసంలో మహిళల ప్రపంచ కప్ ఛాంపియన్లకు ఆతిథ్యం ఇచ్చారు.విజయం సాధించినందుకు జట్టును ప్రధాని అభినందించారు., వరుసగా మూడు పరాజయాలు,సోషల్ మీడియాలో ఎదుర్కొన్న ట్రోలింగ్ తర్వాత టోర్నమెంట్‌లో వారి అద్భుతమైన పునరాగమనాన్ని ప్రశంసించారు.కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 2017లో ప్రధానమంత్రిని కలిసిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు.ఆ సమయంలో వారు ట్రోఫీ లేకుండానే ఆయనను కలిశారు.ఇప్పుడు వారు ట్రోఫీతో ఆయనను కలిశారు కాబట్టి,వారు ఆయనను తరచుగా కలవాలని కోరుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

**చట్టం అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్వారావుపేట మండలం బచ్చువారి గూడెం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన మడివి వరుణ్ మృతి చెందాడు. ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ డీ కొట్టడంతో వరుణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. యువకుడి మరణంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## బాల్య వివాహాలు చట్టవిరుద్ధం – విద్యార్థులచే ప్రతిజ్ఞ



**చట్టం, భైంసా :** భైంసా మండలం వానల్‌పాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ, చదువుకోవాల్సిన వయస్సులో బాలికలకు వివాహాలు చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారుతాయని హెచ్చరించారు. 18 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహాలు జరగాలన్నారు. విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టి, అధికంగా మొబైల్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గాయత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చట్టం ఆర్మూర్:** ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ప్రజలకు పథకాలు చేరడమే ముఖ్య ఉద్దేశం అని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రోజు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేశారు. నందిపేట్ మండలాల చెక్కులు రైతు వేదికలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు ఇవ్వడం వెనుక పేద మధ్యతరగతి కుటుంబాలకు కొంత చేయూత ఇవ్వాలని ఉద్దేశ్యంతో ఈ పథకం ఉంది అని అన్నారు. అధికారులు ప్రజలతో మంచి సంబంధాలు కొనసాగించాలన్నారు. సమస్యలు వస్తాయి వాటిని ప్రభుత్వమే పరిష్కారం చేయాలని కాకుండా కొంత మేర ప్రజలు కూడా స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల అధ్యక్షుడు శ్రీకాంత్, నందిపేట్ మండల అధ్యక్షుడు పటేల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల నుంచి అసంపూర్తిగా రోడ్డు పనులు



**చట్టం అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణ కేంద్రంలో ప్రధాన రహదారి పనులు రెండేళ్లుగా సాగుతున్న పూర్తి కాకపోవడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ము, రాళ్లతో వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతుండగా, షాపుల అద్దాలు దెబ్బతింటున్నాయి. వర్షాకాలంలో బురద, మిగతా రోజుల్లో దుమ్ముతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి పరిస్థితిని పర్యవేక్షించి రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపధికనా పూర్తి చేయాలని అశ్వారావుపేట పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## 15వ సారి రక్తదానం చేసిన చిలువేరి వెంకటేష్

**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కేంద్రం జగిత్యాలలో గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మకిలి ఇజ్రాయిల్ s/o రెడ్డి కు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరమని వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు.దీంతో వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన ఆధ్వర్యంలో భీమారం మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిలివేరి వెంకటేష్ రక్తదానం చేశారు. దీంతో అత్యవసర సమయంలో స్పందించిన చిలివేరి వెంకటేష్ ను రక్తదానం చేసిన సందర్భంగా బంగారు దీపక్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది అని ఆయన అన్నారు రక్తదానం చేయడం నిర్జీవమవుతున్న మనిషి జీవాన్ని. జీవితాన్ని దానం చేసినట్లే అని రక్తదానం చేద్దాం మానవత్వాన్ని చాటుకుందామని అన్నారు. ఈ సందర్భంగా చిలువేరి వెంకటేష్ ను కుటుంబ సభ్యులు మరియు అంబేద్కర్ వాదులు కృతజ్ఞతలు తెలిపారు. వీరితో పాటు చిలివేరి శేఖర్, కిషన్, ఆనందం, ఉన్నారు,

## లింబాద్రిగుట్ట పురోహితుల ప్రవర్తనపై భాజపా భీంగల్ మండల అధ్యక్షుడు ఆరే రవీందర్ ఖండన



**చట్టం భీంగల్ :** లింబాద్రి లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా అహర్నిశలు శ్రమించి జాతర వివరాలను ప్రజలకు చేరవేసిన భీంగల్ మండలంలోని జర్నలిస్టులు, న్యూస్ కంట్రిబ్యూటర్స్‌పై లింబాద్రిగుట్ట పురోహితులు ప్రవర్తించిన తీరును భాజపా భీంగల్ మండల అధ్యక్షుడు ఆరే రవీందర్ తీవ్రంగా ఖండించారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ, "గత పది రోజులుగా జాతరలో ప్రతి సంఘటనను కవరేజ్ చేస్తూ, భక్తుల సౌకర్యాలు, జాతర నిర్వహణ, భక్తుల సమస్యలను ప్రజలకు తెలియజేయడంలో మీడియా ప్రతినిధులు కీలక పాత్ర పోషించారు. అలాంటి జర్నలిస్టులను అవమానించడం అంగీకారయోగ్యం కాదు" అని తెలిపారు. ఈ ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, జర్నలిస్టు సోదరులకు భాజపా పూర్తి సంఘీభావం తెలుపుతుందని, వారికి ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని ఆరే రవీందర్ పేర్కొన్నారు. జర్నలిస్టులను అవమానించిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆయన డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే లింబాద్రిగుట్ట పరిపాలనపై ప్రభుత్వం దృష్టి సారించాలని, ఆలయ నిర్వహణలో పారదర్శకత కోసం ఎండోమెంట్ కమిషనర్ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆరే రవీందర్ పేర్కొన్నట్లు, "మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం. వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత. భక్తి, భద్రత, బాధ్యత కలిగిన వాతావరణం లింబాద్రిగుట్టలో నెలకొనాలి" అని అన్నారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com